# నేటి నిజం

తెలుగు దినపత్రిక

website2:www.netinijam.com2 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ బుధవారం 8-5-2024 NETI NIZAM Telugu Daily, RNI No.52865/93· Postal No. HQ/SD/258/2024-2026 సంపుటి :30 సంచిక:213 పేజీలు:6 వెల: రూ.1/-


## కేసీఆర్, బీజేపీ మధ్య మ్యాచ్ ఫిక్సింగ్

**- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**

హైదరాబాద్ మే 7 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: కేసీఆర్, బీజేపీ మధ్య మ్యాచ్ ఫిక్సింగ్ ఉందన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ లకు బీజేపీ చేస్తున్న అన్యాయానికి కేసీఆర్ మద్దతు ఇస్తున్నారన్నారు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క. కేసీఆర్, బీజేపీ ముసుగు తీసేసి మాట్లాడితే మంచిదన్నారు. మోదీ ప్రధాని అయిన నాటి నుంచే రిజర్వేషన్లు ఎత్తేసే కుట్ర మొదలైందన్నారు. రిజర్వేషన్లు ఎత్తివేయడం కోసం బీజేపీ ప్రయత్నం చేస్తోందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆరోపించారు. నేడు ఆయన గాంధీ భవన్‌లో మీడియాతో మాట్లాడుతూ.. నాలుగు వందల సీట్లు వస్తే రాజ్యాంగాన్ని మార్చాలని బీజేపీ చూస్తోందన్నారు. 'సంపద పెంచుతాం.. పంచుతాం' ఇదే కాంగ్రెస్ నినాదమని తెలిపారు. కులగణన చేపట్టి జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు పెంచుతామని కాంగ్రెస్ హామీ ఇవ్వగానే బీజేపీ కుట్రలు మొదలు పెట్టిందని భట్టి విమర్శించారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన వెంటనే కులగణన చేపట్టామన్నారు. దేశంలో అధికారంలోకి రాగానే మా ప్రభుత్వం కులగణన చేస్తుందని తెలిపారు. రిజర్వేషన్లు కాపాడుకునేందుకు ఎస్సీ, ఎస్టీ ,బీసీ లు కాంగ్రెస్‌కు ఓటు వేయాలని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద రాజ్యాంగం ప్రమాదంలో ఉందన్నారు. దేశంలో భయానక పరిస్థితులు ఉన్నాయన్నారు. భారత రాజ్యాంగాన్ని మారుస్తామని బీజేపీ నేతలు బహిరంగంగా చెబుతున్నారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో గుమ్మడికాయల దొంగ ఎవరు అంటే భుజాలు తడుముకున్నట్లు ఉంది కేసీఆర్ పరిస్థితి అని పేర్కొన్నారు. తెలంగాణలో మా పార్టీ 14 సీట్లు గెలుపు పక్కా అని పేర్కొన్నారు.

# కెసిఆర్ తెలంగాణను అప్పుల ఊబిలోకి నెట్టేశారు

### -దుబారా ఖర్చులు తగ్గిస్తామని, అవినీతికి పాల్పడం
### కెసిఆర్ రుణమాఫీ చేయకపోవడంతో రైతులపై రెండింతల భారం పడింది
### -తెలంగాణ జాతిపిత అంటే కొండా లక్ష్మణ్ బాపూజీ, ప్రొ.జయశంకర్ మాత్రమే
### -కెసిఆర్ పక్కా చౌకబారు రాజకీయ నాయకుడు

**-ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

హైదరాబాద్ మే 7 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ తెలంగాణను అప్పుల ఊబిలోకి నెట్టేశారని, ఐదేళ్ల వరకు కెసిఆర్ రుణమాఫీ చేయకపోవడంతో రైతులపై రెండింతల భారం పడిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం తొలి ప్రాధాన్యత రైతు రుణమాఫీ అని స్పష్టం చేశారు. రాజకీయ లబ్ధి పొందేందుకే ప్రభుత్వాన్ని బద్నాం చేస్తున్నారని, దుబారా ఖర్చులు తగ్గిస్తామని, అవినీతికి పాల్పడం అని అన్నారు. మంగళవారం రేవంత్ ఓ టివి చానెల్ లైవ్ లో మాట్లాడారు.

కెసిఆర్ ఏమన్నా ఆయన మాటలకు విలువ లేదని, తెలంగాణ జాతిపిత అంటే కొండా లక్ష్మణ్ బాపూజీ, ప్రొ.జయశంకర్ మాత్రమేనని, కెసిఆర్ పక్కా చౌకబారు రాజకీయ నాయకుడు అని, జాతిపిత అనే పదం కెసిఆర్‌కు సూట్ కాదు అని అన్నారు.

కాంగ్రెస్ కు 14 సీట్లు వస్తే ఆ గొప్పతనం కెసిఆర్‌ది అనుకుంటే తమకు అభ్యంతరం లేదు అని, ప్రతిపక్ష నేతగా కెసిఆర్‌కు ఇవ్వాల్సిన గౌరవం ఇస్తామని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

పార్లమెంట్ ఎన్నికలతో బిఆర్ఎస్ కుప్పకూలిపోతుందని, ఈ ఎన్నికల్లో జాతీయ పార్టీల మధ్య పోటీ ఉందని, పరోక్షంగా బిజెపిని గెలిపించడానికి బిఆర్ఎస్ ప్రయత్నిస్తోందన్నారు. తెలంగాణలో 14 ఎంపి సీట్లు కాంగ్రెస్ టార్గెట్ అని, 100 రోజుల పరిపాలన చూసే తీర్పు ఇవ్వాలని కోరుతున్నామని, 100 రోజుల్లోనే అన్నీ అయిపోవాలంటే ఎలా? అని రేవంత్ అడిగారు. తాము అధికారంలోకి వచ్చిన 150 రోజుల్లో కేవలం 100 రోజులు మాత్రమే తాము పరిపాలన చేశామని, డిసెంబర్ 7వ తేదీన బాధ్యతలు చేపడితే, మార్చి 17వ తేదీ నుంచి ప్రభుత్వ వ్యవస్థలన్నీ ఇసి పరిధిలోకి వెళ్లిపోయాయని గుర్తు చేశారు. తాము అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో 6 గ్యారెంటీల్లో 5 గ్యారెంటీలను అమలు చేశామన్నారు.

## మా ప్రభుత్వాన్ని కూల్చడం అసాధ్యం - ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క


హైదరాబాద్, మే 7:కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూల్చడం ఎవరి తరమూ కాదని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. ప్రజల మద్దతు అధికారంలోకి వచ్చామని.. అయిదేళ్లు పాలిస్తామని అన్నారు. ప్రజల తమపై నమ్మకంతో అధికారం ఇచ్చారని.. సంపద సృష్టించి వాళ్లు అందిస్తామన్నారు. హైదరాబాద్‌లో మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. , దేశంలో రిజర్వేషన్ల రద్దు బీజేపీ అంజెడాగా మారిందన్నారు. రిజర్వేషన్ల విషయంలో కేసీఆర్ బీజేపీకి వత్తాసు పలకడం సిగ్గు చేటు అని మండిపడ్డారు. లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు ఓటేస్తే భవిష్యత్ ఉండదని, దేశంలోని బలహీన వర్గాలు, దళిత, గిరిజనులు తమ హక్కులు కోల్పోయే ప్రమాదం ఉందని భట్టి హెచ్చరించారు. ఇప్పటికే తెలంగాణలో కుల గణన ప్రక్రియ ప్రారంభమైందని, కేంద్రంలో కూడా కాంగ్రెస్ అధికారంలోకి రాగానే దేశవ్యాప్తంగా కులగణన చేపడతా మని స్పష్టం చేశారు. దేశ వ్యాప్తంగా కులగణనకు కాంగ్రెస్ కట్టుబడి ఉందని క్లారిటీ ఇచ్చారు. తెలంగాణలో కాంగ్రెస్ 14 ఎంపీ సీట్లు గెలుస్తోందని ఈ సందర్భంగా భట్టి విక్రమార్క జోస్యం చెప్పారు.

రాష్ట్రంలో పవర్ సప్లైపై ఉప ముఖ్యమంత్రి భట్టి మాట్లాడుతూ.. అన్ని కేటగిరీల వినియోగదారులకు నిరంతర విద్యుత్ సరఫరా అందించడం వల్ల విద్యుత్ వినియోగం గణనీయంగా పెరుగుతున్నదన్నారు. రాష్ట్రంలో ఈ ఏడాది మే నెలలో ఆరవ తారీఖు వరకు నమోదైన సరాసరి డిమాండ్, వినియోగాన్ని గతేడాదితో పోల్చుకుంటే మే నెల ఒకటి నుండి ఆరోవ తేదీ వరకు 52.9 శాతం పెరుగుదల నమోదయిందన్నారు. మే 2023లో 7062 మెగావాట్లుగా ఉన్న సరాసరి డిమాండ్ 10799 మెగావాట్లకు పెరిగింది. అలాగే సరాసరి వినియోగం సైతం 157.9 మిలియన్ యూనిట్ల నుండి 226.62 మిలియన్ యూనిట్లకు పెరిగి, 43.5 శాతం పెరుగుదల నమోదు చేసిందన్నారు.

**గ్రేటర్‌లో విపరీతంగా విద్యుత్ వాడకం..**

గ్రేటర్ హైదరాబాద్‌లో ఈ ఏడాది మే నెల ఆరు వరకు నమోదయిన సరాసరి డిమాండ్, వినియోగాన్ని గతేడాదితో పోల్చుకుంటే మే నెల ఒకటి నుండి ఆరోవ తేదీ వరకు 47.6 % పెరుగుదల నమోదయ్యింది. గతంలో ఎన్నడూ లేనంతగా డిమాండ్ వినియోగం పెరుగుతున్నా తమ సిబ్బంది అనునిత్యం అప్రమత్తంగా వుంటూ ఎక్కడ కూడా నిమిషం పాటు అంతరాయం లేకుండా అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. ఈ విధిగా కృషి చేస్తున్న సిబ్బందిని అధికారులను అభినందించాల్సిన ప్రతిపక్షాలు లేని కరెంటు కోతలను ఉన్నట్టు ప్రచారం చేస్తూ గోబెల్స్‌కు తాతలుగా వ్యవహరిస్తున్నారని భట్టి మండిపడ్డారు.

## ఇటు ఈదురుగాలులు.. అటు వడగళ్లు.. కుమ్మేస్తొన్న వర్షం..



హైదరాబాద్, మే 7:తెలంగాణలో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం ప్రారంభమైంది. ఆకాశం మేఘావృతమై ఒక్కసారిగా వర్షం కురవడం ప్రారంభమైంది. పలు ప్రాంతాల్లో సాయంత్రం ఐదు గంటలకే చీకట్లు అలుముకున్నాయి. తెలంగాణలో ఉమ్మడి కరీంనగర్, కుమురంబీమ్ అసిఫాబాద్, ములుగు, జనగామ సహా పలు జిల్లాల్లో ఈదురుగాలులు, ఉరుములతో కూడిన వర్షం కురిసింది.

హైదరాబాద్ జంట నగరాల పరిధిలోని పలుచోట్ల ఉరుములు, మెరుపులతో ఒక్కసారిగా వర్షం ప్రారంభమైంది. కూకట్‌పల్లి, నిజాంపేట, కేపీహెచ్‌బీ, లిగంపల్లి, కొండాపూర్ తో పాటు? జూబ్లీహిల్స్, మాదాపూర్, పంజాగుట్ట, బంజారా హిల్స్, గచ్చిబౌలి, రాయదుర్గంలో ఈదురుగాలులతో కూడిన భారీ వర్షం కుమ్మేస్తొంది. మియాపూర్‌లో పలుచోట్ల వడగళ్ల వాన కురిసింది.

ఇక సికింద్రాబాద్, బోయినపల్లి, తిరుమలగిరి, అల్వాల్, ప్యారడైజ్, మారేడ్‌పల్లి, హబ్సిగూడ, నాచారం, మల్లాపూర్, సుచిత్ర, జీడిమెట్ల, బహదూర్‌పల్లి, పేట్‌బషీరాబాద్ మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా పరిధిలోని పలుచోట్ల వర్షాలు కురుస్తున్నాయి., రోడ్లపై నీరు నిలిచిపోవడంతో వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు.

**కుప్పకూలిన రేవంత్ రెడ్డి ప్రచార సభ టెంట్లు..**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొనాల్సిన కాంగ్రెస్ జనజాతర సభ కోసం కరీంనగర్‌లోని ఎస్ఆర్ఆర్ డిగ్రీ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన టెంట్లు కుప్పకూలాయి. ఈదురుగాలుల ధాటికి కుర్చీలు చెల్లాచెదురయ్యాయి.

## బీజేపీ గెలిస్తే పెట్రోల్, డీజిల్ ధరలు 400 దాటుతాయ్ : కేసీఆర్

హైదరాబాద్, మే 7:అబ్ కీ బార్ చార్ సౌ పార్ అని బీజేపోళ్లు గ్యాస్ చెబుతున్నారని.. కేంద్రంలో మళ్లీ బీజేపీ గెలిస్తే పెట్రోల్, డీజిల్ ధరలు 400 అవుతుందని బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ అన్నారు. ఇందులో అనుమానమే అవసరమే లేదని స్పష్టం చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా జహీరాబాద్ లోక్‌సభ సెగ్మెంట్ పరిధిలోని కామారెడ్డి నియోజకవర్గంలో కేసీఆర్ రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా కేసీఆర్ మాట్లాడుతూ.. ఈ దేశం మనది, రాష్ట్రం మనది, దయచేసి ఆలోచించి ఓటు వేయాలని యువతను విజ్ఞప్తి చేశారు. ఈసారి కేంద్రంలో రాబోయేది సంకీర్ణ ప్రభుత్వమే అని తెలిపారు. బీజేపీకి 200 సీట్లు కూడా రావని పేర్కొన్నారు.

'మనం ఇచ్చిన కరెంటు పోయింది.. మంచినీళ్లు పోయినయ్.. రైతుబంధు పోయింది.. రైతుబీమా కూడా ఉంటదో పోతదో తెలియదు.. నిరుద్యోగులకు 4 వేల నిరుద్యోగ భృతి అన్నారు.. యువ వికాసం అని 5 లక్షలు బ్యాంక్ కార్డు ఇస్తామని అన్నారు. ఏ విద్యార్థికైనా ఇచ్చారా ఇవన్నీ ఇయ్యకపోతే ఇయ్యకపోయారు.. మన గవర్నమెంట్ ఉన్నప్పుడు ఇచ్చిన ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వట్లేదు. సోషల్ వెల్ఫేర్ హాస్టల్స్ 1100 పెట్టినం.. వాటిని జూనియర్ కాలేజీలు చేసినం.. అక్కడ పిల్లలకు అన్నం కూడా సరిగ్గా పెడతలేరు.. 125 స్కూళ్లలో కలుషిత ఆహారం తిని విద్యార్థులు ఆస్పత్రి పాలవుతున్నారు.' అని కేసీఆర్ అన్నారు. రాష్ట్రంలో అసలేం జరగుతుందని ప్రశ్నించారు. 5 నెలల్లో ఇంత ఆగమాగం ఉంటదా.. అని నిలదీశారు. కేసీఆర్ పోగానే కట్క బంద్ చేసినట్టే కరెంటు బంద్ అయితదా.. నల్లాలు బంద్ అయితయా.. రైతుబంధు బంద్ అయితదా.. అని ప్రశ్నించారు. డబ్బులన్నీ ఎక్కడికి పోతున్నాయ్.. ఏం జరుగుతుందనేది దయచేసి ఆలోచన చేయాలని ప్రజలకు సూచించారు.

కామారెడ్డి జిల్లా చాలా చైతన్యం ఉన్న గడ్డ.. తెలంగాణ ఉద్యమంలో బ్రహ్మాండమైన పోరాటం చేసిన గడ్డ అని కేసీఆర్ పేర్కొన్నారు. ఇదే కామారెడ్డి పట్టణంలో పోలీసు కిష్టయ్య పిస్టోల్‌తో కాల్చుకుని అమరుడయ్యారని గుర్తు చేశారు. ఆనాడు చాలా కష్టపడి, అనేక సంవత్సరాలు పోరాడి తెలంగాణ రాష్ట్రాన్ని తెచ్చుకున్నాం.. పొదరిల్లులా చేసుకున్నాం.. వ్యవసాయం బాగా చేసుకున్నాం.. పేద, ముసలి వాళ్లకు 2 వేల పింఛన్ ఇచ్చుకున్నాం.. బీడీ కార్మికులకు దేశంలో ఎక్కడా ఇవ్వనట్టుగా రెండు వేల పింఛన్ ఇచ్చుకున్నాం అని తెలిపారు. మొన్న ఎన్నికల్లో ఆరు గ్యారంటీల్లో భాగంగా ముఖ్యమంత్రి ఉండి రెండు వేలు కాదు నాలుగు వేల పింఛన్ ఇస్తామని చెప్పిండు.. ఎవరికైనా వచ్చిందా అని ప్రశ్నించారు. కొత్తగా వచ్చే నాలుగు వేలు రాకపోగా.. జనవరి నెలలో రెండు వేల పింఛన్ కూడా ఇవ్వలేదన్నారు. ఇచ్చిన వాగ్దానాలు భంగం చేయడమే కాకుండా.. బీఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పటి సంక్షేమ పథకాలను, రైతు పథకాలను, విద్యార్థి పథకాలను రద్దు చేశారని తెలిపారు. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో నిర్లక్ష్యం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆడపిల్లలకు, చదువుకునే వాళ్లకు స్కూటీలు కొనిస్తామని అన్నారు.. స్కూటీలు రాలేదు కానీ లూటీలు మాత్రం మొదలైనయని తెలిపారు. ఈ విధంగా ఏ ఒక్క స్కీమ్ అమలు చేయలేదన్నారు.' తెలంగాణకు బీఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు పరిశ్రమలు, ఐటీ రంగంలో విశేష కృషి చేసి బ్రహ్మాండమైన పెట్టుబడులు తెచ్చినం.. ఇవాళ కరెంటు కోతల కారణంగా పెట్టుబడులన్నీ వాపస్ పోయే పరిస్థితి వస్తుంది. వెయ్యి కోట్లు చేసే పరిశ్రమ ఇప్పటికే మద్రాసు తరలిపోయింది.. ఇదే రకంగా జరిగితే చాలా కష్టమవుతుంది.' అని కేసీఆర్ అన్నారు. అందుకే మన నదుల నీళ్లు కాపాడుకోవాలన్నా.. ఈ కాంగ్రెస్ పార్టీ మెడలు వంచి మీకిచ్చిన గ్యారంటీలు అమలు చేయాలన్నా.. తెలంగాణ ఆత్మగౌరవాన్ని, అస్థిత్వాన్ని రక్షించాలన్నా.. బీఆర్ఎస్ పార్టీని గెలిపించాలని కోరారు. బీఆర్ఎస్‌కు 12 నుంచి 13 పార్లమెంటు మెంబర్లను గెలిపించి ఇస్తే కాంగ్రెస్ మెడలు వంచగలుగుతాం.. హామీలు అన్నీ అమలు చేయించగలుగుతామని తెలిపారు. నదులను కాపాడగలుగతాం.. తెలంగాణ హక్కులు కాపాడగలుగుతామన్నారు.


నేటి కందం– నేటికీ అందం

నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం

జాతులు మతములు జూడక
నాతతముగ సేవజేయు ఆత్మీయతతిన్
చేతములో స్తుతియించుచు
ప్రీతిగ జరుపంగవలయు రెడ్ క్రాస్ దినమున్
(మే 8 ప్రపంచ రెడ్ క్రాస్ దినోత్సవం)



-రాధశ్రీ
సెల్:9494481210


## భారీ ఎన్‌కౌంటర్.. ముగ్గురు ఉగ్రవాదులు హతం

శ్రీనగర్, మే 7:: జమ్మూ కశ్మీర్‌లోని కుల్గామ్‌లో ఇవాళ భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. ఈ ఎన్‌కౌంటర్‌లో ముగ్గురు ఉగ్రవాదులు హతమయ్యారు. కుల్గామ్‌లోని రెడ్‌వానీ ప్రాంతంలో ఉగ్రవాదులు ఉన్నారన్న సమాచారం తెలుసుకున్న భద్రతా దళాలు ఇవాళ ఉదయం వారి కోసం గాలింపు ప్రారంభించారు.

ఈ గాలింపులో ఉగ్రవాదుల కదలికలను గుర్తించిన భద్రతా దళాలు వారిపై కాల్పులు జరిపి ముగ్గురిని మట్టుబెట్టారు. ప్రస్తుతం అక్కడ గాలింపు కొనసాగుతోంది. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## రైతు బంధు నిధుల విడుదలకు ఎన్నికల సంఘం బ్రేక్

హైదరాబాద్, మే 7: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సర్కారుకు ఎన్నికల సంఘం షాక్ ఇచ్చింది. రైతు బంధు నిధుల విడుదలపై ఎన్నికల కమిషన్ ఆంక్షలు విధించింది. లోక్‌సభ ఎన్నికల పోలింగ్ తర్వాత నిధులు విడుదల చేయాలని స్పష్టం చేసింది. రైతు బంధు విషయంలో ఎన్నికల కమిషన్‌కు ఎన్ వేణుకుమార్ ఫిర్యాదు చేశారు. రైతు బంధు చెల్లింపులపై రేవంత్ వ్యాఖ్యలపై ఆయన ఈసీ దృష్టికి తీసుకెళ్లారు. ఈ మేరకు ఫిర్యాదును పరిశీలించిన ఎన్నికల కమిషన్ సీఎం రేవంత్ ఎన్నికల నియమావళిని ఉల్లంఘించారని పేర్కొంది. ఎన్నికలు జరుగుతున్న వేళ బహిరంగంగా ఈ నెల తొమ్మిదిలోగా అయిదు ఎకరాల రైతులకు రైతు బంధు నిధులు వారి ఖాతాలలో జమ చేస్తామని ప్రకటించడం కోడ్ ఉల్లంఘనేనంటూ నిధులు విడుదలను ఆపాల్సిందిగా తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారిని ఆదేశించింది ఎన్నికల కమిషన్.

## హైదరాబాద్‌ను రోల్ మోడల్‌గా తీర్చిదిద్దుతా : బీఆర్ఎస్ అభ్యర్థి గడ్డం శ్రీనివాస్ యాదవ్

హైదరాబాద్, మే 7: ప్రజల సహకారంతో హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గాన్ని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని బీఆర్ఎస్ అభ్యర్థి గడ్డం శ్రీనివాస్ యాదవ్ పేర్కొన్నారు. గోషామహల్ నియోజకవర్గం పరిధిలోని పలు ప్రాంతాల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి మంగళవారం ఎన్నికల ప్రచారం లో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలలో చేసిన వాగ్ధానాలను అమలు చేయని కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్పాలని కోరారు. పాతబస్తీలో నలభై సంవత్సరాలుగా ప్రాతినిధ్యం వహిస్తూ ఎలాంటి అభివృద్ధి చేపట్టని మజ్లిస్, కేంద్రంలో అధికారంలో ఉండి పాతబస్తీకి బుడ్డ పైస విడుదల చేయని బీజేపీకి ఓటు అడిగే హక్కు లేదన్నారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత కేసీఆర్ నాయకత్వం లో హైదరాబాద్ నగరం ఎంతగానో అభివృద్ధి జరిగిందని పేర్కొన్నారు. నగరానికి అంతర్జాతీయ ఖ్యాతి తీసుకు వచ్చిన ఘనత బీఆర్ఎస్ (ఃఖీూ) ప్రభుత్వానికే దక్కిందని తెలిపారు. ప్రజల సహకారంతో ఘన విజయం సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు.

# ఎంఎల్సి కవితకు మళ్లీ చుక్కెదురు.. బెయిల్ ఇచ్చేందుకు నిరాకరించిన కోర్టు

**- మే 14 వరకు జ్యుడీషియల్ కస్టడీ పొడగింపు**



న్యూ ఢిల్లీ మే 7 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);.: దేశవ్యాప్తంగా పెనుసంచలనం సృష్టించిన ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత అరెస్ట్ అయిన విషయం తెలిసిందే. రౌస్ అవెన్యూ మంగళవారం మరోసారి ఈ కేసు విచారణ జరిగింది. కవిత జ్యుడీషియల్ కస్టడీపై లిక్కర్ పాలసీ ఈడీ, సీబీఐ కేసుల్లో కవిత జ్యుడీషియల్ కస్టడీ ముగియడంతో కవితను కోర్టులో దర్యాప్తు సంస్థలు హాజరుపరిచాయి.ఢిల్లీ లిక్కర్ కేసులో కవిత జ్యుడీషియల్ కస్టడీ ముగిసింది. కవితను కోర్టు ముందు అధికారులు హాజరు పరిచారు. ఢిల్లీ లిక్కర్ ఈడి కేసులో కవితకు మే 14 వరకు జ్యుడీషియల్ కస్టడీ పొడగించింది. వారం రోజుల్లో కవితపై చార్జ్ షీట్‌ను దాఖలు చేస్తామని కోర్టుకు ఈడీ అధికారులు వెల్లడించారు. ఈ కేసు దర్యాప్తు పురోగతిని కోర్టుకు వివరించి కవిత జ్యుడీషియల్ కస్టడీని పొడిగించాలని కోర్టుకు ఈడీ, సీబీఐ అధికారులు కోరారు. లిక్కర్ పాలసీ కేసులో కవిత జ్యుడీషియల్ కస్టడీని పొడిగించాలని సీబీఐ, ఈడీ అధికారులు కోరారు. జైలులో కవితకు 10 పుస్తకాలు అనుమతించాలని కోర్టును కవిత న్యాయవాది నితీష్ రానా కోరారు. కోర్టులో కవితను 15 నిముషాల పాటు కలిసేందుకు కుటుంబ సభ్యులకు అవకాశం కల్పించాలని కోర్టును కవిత న్యాయవాది కోరారు.కోర్టు లాకప్‌లో కవితకు తన భర్త తెచ్చిన ఆహారం తినేందుకు అనుమతించాలని కోర్టును నితీష్ రానా కోరారు.జైలులో కవితకు ఇచ్చే ఇంటి భోజనం 10–15 మంది పోలీసులు చెక్ చేసిన తర్వాత పాడు చేసిన ఆహారాన్ని అందిస్తున్నారని.. అలా కాకుండా డాక్టర్ జైలు అధికారి చెక్ చేసి కవితకు అందించాలని కోర్టును కవిత న్యాయవాది కోరారు. కవిత ఇంటి భోజనం వద్దన్న తర్వాత మళ్లీ ఎందుకు అడుగుతున్నారని జడ్జి ప్రశ్నించారు. కవితకు ఇంటి భోజనం అందించే అంశంపై జైలు సూపరింటెండెంట్‌ను వివరణ కోరతామని జడ్జి అన్నారు.

## కేసీఆర్, మోదీలు చేసేందేమి లేదు - మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు



హైదరాబాద్, మే 7:పదేళ్లుగా కేంద్రంలో, రాష్ట్రాల్లో అధికారంలో ఉన్న మోదీ, కేసీఆర్ రాష్ట్రంలో ఆంధ్రా కాంట్రాక్టర్లను పెంచి పోషించారే తప్ప తెలంగాణ ప్రజలకు చేసిందేమీ లేదని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు మండిపడ్డారు. కేంద్రంలో అదానీ, అంబానీ కోసం మోదీ పనిచేస్తున్నారని అన్నారు. పెద్దపల్లిలో మంగలవారం శ్రీధర్ బాబు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో పలువురు బీఎస్పీ నాయకులు, కార్యకర్తలు చేరారు. ఈ సందర్బంగా మాట్లాడుతూ.. రాజ్యాంగాన్ని తిరిగి రాయలన్న కుట్రలో బీజేపీ ఉందని అన్నారు.

ఇలాంటి తరుణంలో రాజ్యాంగాన్ని కాపాడే శక్తి ఉన్న కాంగ్రెస్ లోకి ఇతర పార్టీ నాయకులు వస్తున్నారని తెలిపారు.

మంథనికి ఎన్నికల ప్రచారంలో బీజేపీ నేతలను ఉద్దేశించి దుద్దిళ్ల మాట్లాడుతూ, రిజర్వేషన్లపై స్టాండ్ ఏంటో స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. ఓవైపు బలహీన వర్గాల రిజర్వేషన్లు తీసేస్తామని చెబుతూనే వారి ఓట్లని ఎలా అడుగుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర మాజీ మంత్రి కాకా వెంకటస్వామి హయాంలోనే పెద్దపల్లి నియోజకవర్గం అభివృద్ధి జరిగిందన్నారు.

# ప్రజలతో ఏకం కావాలి

### – గడప గడపకు వెళ్లి ఓట్లు అడగాలి
### – మీ రైతు బిడ్డను కాపాడుకోవాలి

**- నామను గెలిపించు కోవాలంటూ కళ్ల నీళ్లు పెట్టుకున్న మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు**

**కొత్తగూడెంలో జరిగిన బూత్ స్థాయి నేతల సమావేశంలో ఎంపీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు,**

**-మాజీ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు**



భద్రాద్రికొత్తగూడెం, మే 7 (నేటినిజం ప్రతినిధి) : అతి తక్కువ సమయం ఉన్నందున కార్యకర్తలు బూత్ లేవలే లక్ష్యంగా ప్రజా క్షేత్రంలో ప్రజలతో మమేకమై పని చేయాలని బీఆర్ఎస్ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి నామ నాగేశ్వరరావు అన్నారు. భద్రాద్రి కొత్తగూడెంలో ముఖ్య కార్యకర్తలు, బూతు లెవల్ కమిటీ సభ్యులుతో మంగళవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గడప గడపకు వెళ్లి తలుపు తట్టి ఓటర్లను కలిసి ఓట్లు అడగాలని కార్యకర్తలను కోరారు. ఈ జిల్లా రైతు బిడ్డను కడుపులో పెట్టుకుని కాపాడుకోవాల్సిన బాధ్యత మీ అందరిపైనా ఉందని పేర్కొన్నారు. మీ బిడ్డగా ఆశీర్వదించి, పార్లమెంట్ కు పంపిస్తే మరింత అభివృద్ధి చేసి, తలలో నాలుకగా ఉంటానని చెప్పారు. ఓటు అనే ఆయుధాన్ని సరిగా వినియోగించాలని కోరారు. పిలిస్తే పలికే తనకు ఓటు వేసి దీవించాలని నామ అన్నారు. కాంగ్రెస్ ను హామీలపై నిలదీసి, తగిన గుణపాఠం చెప్పాలని అన్నారు. మాజీ మంత్రి, మాజీ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ... అందరికి ఎల్లవేలలా అందుబాటులో ఉండే నామ నాగేశ్వరరావను గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరి భుజస్కందాలపైనే ఉందని అన్నారు. ఎంతో అభివృద్ధి చేసిన తనను ఓడించారని, కనీసం ఇప్పుడైనా మళ్లీ ఆ తప్పు చేయకుండా నామ నాగేశ్వరరావును గెలిపించుకోవాలంటూ కళ్లనీళ్ల పర్యంతమయ్యారు. నామను గెలిపించుకుని, మరింత అభివృద్ధికి అవకాశం ఇద్దామని చెప్పారు. ఈ కార్యక్రమంలో పార్టీ కొత్తగూడెం ఇంచార్జి ఉప్పల వెంకట రమణ, వనమా రాఘవ, మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతామహాలక్ష్మి, జెట్పీటీసీ, ఎంపిటిసిలు, బిఆర్ఎస్ బూత్ స్థాయి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# దేశవ్యాప్తంగా రెడ్ క్రాస్ సొసైటీ అమూల్య సేవలు

**(08 మే 'ప్రపంచ రెడ్ క్రాస్ దినం' సందర్భంగా)**

నోబెల్ శాంతి పురస్కార గ్రహీత హెన్రీ డ్యునాంట్ 'ఇంటర్నేషనల్ కమిటీ ఆఫ్ రెడ్ క్రాస్' సంస్థను ప్రారంభించారు. హెన్రీ డ్యునాంట్ 08 మే 1828 రోజున జన్మించిన కారణంగా వారి సేవలకు గుర్తుగా ప్రతి ఏటా ప్రపంచవ్యాప్తంగా 08 మే రోజున 'ప్రపంచ రెడ్ క్రాస్, రెడ్ క్రిసెంట్ దినం' నిర్వహించుట ఆనవాయితీగా మారింది. అంతర్జాతీయ రెడ్ క్రాస్, రెడ్ క్రిసెంట్ ఉద్యమ సూత్రాలను ప్రపంచ మానవాళికి వివరించే ప్రయత్నాలలో భాగంగా 'వరల్డ్ రెడ్ క్రాస్ డే' పాటించుట జరుగుచున్నది. 1863లో జెనీవా సమావేశంలో రెడ్ క్రాస్ కమిటీ ఆఫ్ ఇంటర్నేషనల్ స్థాపించుటలో హెన్రీ డ్యునాంట్ పాత్ర ప్రధానమైనది. మె?దటి ప్రపంచ యుద్ధం మిగిల్చిన మారణహోమం, క్షతగాత్రుల హాహాకారాలకు చలించిన రెడ్ క్రాస్ సంస్థ శాంతి స్థాపనతో పాటు అవసరార్థులకు అమూల్య ఉచిత సేవలను అందించి, ప్రపంచ దృష్టిని ఆకర్షించడం జరిగింది.

రెడ్ క్రాస్ సేవా సూత్రాలు:

8 మే 1948న ప్రారంభమైన 'ప్రపంచ రెడ్ క్రాస్ దినం' వేడుకలను ప్రతి ఏటా ఘనంగా జరుపుకోవడం, రెడ్ క్రాస్ ఉద్యమ లక్ష్యాలను అవగాహన చేసుకోవడం, పౌరసమాజం సంఘీభావం తెలుపడం జరుగుతోంది. ప్రపంచవ్యాప్తంగా మానవ వేదనలను చెరుపుతూ, ప్రాణాపాయాలను తగ్గిస్తూ, మానవ హక్కుల స్థాపన, వ్యక్తి గౌరవాన్ని కాపాడటం లాంటి ఆదర్శ సేవలను రెడ్ క్రాస్ సంస్థలు స్వచ్ఛందంగా తీసుకుంటాయి. ప్రకృతి విపత్తులైన భూకంపాలు, వరదలు, తుఫానులు లాంటివి జరిగిన సందర్భాలలో ప్రాణ, ఆస్తి నష్టాలను కాపాడడం అనాదిగా జరుగుచున్నది. స్వేచ్ఛ-స్వాతంత్ర్యత, మానవీయత, నిష్పాక్షికత, తటస్థత, విశ్వవ్యాప్తత, ఏకత, స్వచ్ఛందత అనే సూత్రాల పునాదులపై రెడ్ క్రాస్ సేవలు విస్తరించబడ్డాయి. నేటి ప్రపంచవ్యాప్తంగా ఆకలి చావులు, హక్కుల ఉల్లంఘనలు, అణచివేతలు, సాయుధ పోరాటాలు, మారణహోమాలు, అంటువ్యాధులు, ప్రాంతీయ పోరాటాలు, కరువుకాటకాలు, ప్రకృతి ప్రళయాలు లాంటి అవాంఛనీయ ఘటనలు జరుగుతూనే ఉన్నాయని, ఆయా సందర్భాలలో ప్రపంచ నలుమూలల విస్తరించబడిన రెడ్ క్రాస్ సంస్థలు అద్వితీయ సేవలు అందిస్తున్నాయి.

170 దేశాల్లో సేవల విస్తరణ:

ప్రపంచవ్యాప్తంగా 170 దేశాల్లో విస్తరించబడిన రెడ్ క్రాస్ సంస్థలో 95 మిలియన్ల స్వచ్ఛంధ కార్యకర్తలు అవసరార్థులకు అవిశ్రాంత సేవలు అందించగా 240 మిలియన్ల అభాగ్యులు లబ్ది పొందడం జరిగింది. ప్రపంచ రెడ్ క్రాస్ దినం సందర్భంగా పౌరసమాజం జనానికి అవసరమైన సేవలను ఉచితంగా అందించాలి. రక్తదాన శిబిరాలు, ఉచిత వైద్య శిబిరాలు, అవగాహనలు, అన్నదానాలు, అనాథాశ్రమాలకు చేయూత, సామాజిక చైతన్యం, అవయవదాన ప్రతిజ్ఞలు, పర్యావరణ పరిరక్షణ లాంటి కార్యక్రమాలు స్వచ్ఛందంగా చేపట్ట వచ్చు. విద్యాలయాల్లో బాలలు, యువతకు నిస్వార్థ సేవల పట్ల రుచిని పరిచయం చేయాలి.

దేశవ్యాప్తంగా 700లకు పైగా శాఖలతో?:

ప్రథమ ప్రపంచ యుద్ధంలో గాయపడిన భారతీయ సైనికులకు 'సంయుక్త యుద్ధ కమిటీ (సెయింట్ జాన్ అంబులెన్స్ అసోసియేషన్ మరియు బ్రిటీష్ రెడ్ క్రాస్ సౌజన్యంతో)' నేతృత్వంలో ఉపశమన చర్యలు చేపట్టారు. 03 మార్చి 1920న 'ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ'ని స్థాపించారు. నేడు భారతదేశవ్యాప్తంగా 700లకు పైగా శాఖలతో రెడ్ క్రాస్ సేవలు అందిస్తున్నారు. ప్రకృతి విపత్తులను నివారించలేకున్నా దానిని తట్టుకోవడానికి విపత్తు నిర్వహణ వ్యవస్థలను సిద్ధం చేసుకోవచ్చు. యువతలో సేవా ప్రవృత్తిని నింపే సంస్థల్లో రెడ్ క్రాస్, లయన్స్ క్లబ్స్, రోటరీ క్లబ్స్, యన్‌యస్‌యస్, యన్‌సిసి లాంటివి ప్రపంచవ్యాప్తంగా నిస్వార్థ ఉచిత సమాజ అవసర సేవలు అందిస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నాయి.

"నేను నా కోసమే కాదు మీ కోసం" అనే భావనను అందరూ జీర్ణించుకోవాలి. మన జీవితాలకు ఓ పరమార్థం ఉండేలా, అభాగ్యులను అక్కున చేర్చుకునేలా, పరహితం కోసం కొంత సమయాన్ని వెచ్చించేలా మన జీవితాలను నిర్మించుకోనుటలో లభించే తృప్తి అనిర్వచనీయం. నేడు రెడ్ క్రాస్ లాంటి స్వచ్ఛంధ సంస్థలతో పౌరసమాజం కలిసి పలు రకాలైన సేవలను నిర్భాగ్యులకు అందించే ప్రయత్నాలు చేయాలి. ఆకలిగా ఉన్నపుడు ఓ ముద్ద అన్నం, దప్పికగా ఉన్నపుడు ఓ గుక్కెడు నీరు, భయకంపితులైనపుడు ధైర్యాన్ని నూరిపేయడం, అవసరార్థులకు రక్తదానం లాంటి ఏ చిన్న సేవ చేసినా కొండంత తృప్తి అనుభవంలోకి వస్తుందని గుర్తుంచుకొని పరహిత ఆలోచనలకు పదును పెడదాం, మానవీయతను రుచి చూపుదాం.



- డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి,
99497 00037

# జ్ఞానం మరియు విద్య ల కేంద్రం గా భారతదేశం యొక్కచారిత్రక ప్రాముఖ్యాన్ని గురించి నొక్కిచెప్పిన ఉప రాష్ట్రపతి

న్యూఢిల్లీ, మే 7:విద్య మరియు జ్ఞానం ఈ రెండింటి కి ప్రధాన కేంద్రం గా భారతదేశానికి గల చారిత్రిక ప్రాముఖ్యాన్ని గురించి ఉప రాష్ట్రపతి శ్రీ జగ్ దీప్ ధన్ ఖడ్ నొక్కి పలికారు. దేశం తన గత వైభవాన్ని మళ్ళీ సంప్రాప్తింప చేసుకొనే దారి లో దృఢం గా ముందుకు సాగుతోందని ఆయన అన్నారు. నాలంద, ఇంకా తక్షశిల వంటి ప్రముఖ సంస్థ ల గౌరవశాలి వారసత్వాన్ని ఉప రాష్ట్రపతి గుర్తుకు తీసుకు వస్తూ, సమకాలీన యుగం లో భారతదేశం యొక్క విద్య స్వరూపం లో పెనుమార్పు చోటు చేసుకోవడం మరియు పునర్జన్మ గురించి వివరించారు.

యూనివర్సిటీ ఆఫ్ దిల్లీ కి చెందిన స్కూల్ ఆఫ్ ఓపన్ లర్నింగ్ (ఎస్ఒఎల్) యొక్క 62 వ స్థాపన దినం కార్యక్రమం సందర్భం లో ఉప రాష్ట్రపతి ప్రసంగిస్తూ విద్యార్థులు, ఉద్యోగం చేస్తున్న వృత్తి నిపుణులు మరియు గృహిణులు సహా జీవనం లో విభిన్న రంగాల వారికి పరివర్తనకారి వేదిక ను ఎస్ఒఎల్ నవంకూర్చుతోందంటూ కొనియాడారు.

మునుపు పరిస్థితుల ప్రాబల్యం వల్ల చదువుకోలేక పోయినటువంటి వారి కోసం ఎస్ఒఎల్ తన తలుపుల ను తెరచి ఉంచింది. ఫలితం గా వారు వారి దినచర్య కు భంగం కలుగకుండా విద్య ను ఆర్జించేందుకు వీలు ఏర్పడింది అని కూడా ఉప రాష్ట్రపతి ఉద్ఘాటించారు. ఇదివరకు విద్యాభ్యాసానికి దూరం గా మిగిలిపోయిన వారికి ఎస్ఒఎల్ రెండో అవకాశాన్ని ప్రసాదిస్తోంది, ఆదరణ కు నోచుకోని వర్గాల వారి కి జ్ఞానాన్ని మరియు నైపుణ్యాల ను అందిస్తున్నది. తద్వారా నిజమైన సమ్మిళిత పూర్వక వాతావరణం ఏర్పడగలుగుతున్నది అని శ్రీ జగ్ దీప్ ధన్ ఖడ్ చెప్తూ, ఎస్ఒఎల్ ను అభినందించారు. విద్య బోధన సంస్థ ల నాణ్యత ను మరియు సారాన్ని వృద్ధి చెందింప చేయడం లో మౌలిక సదుపాయాల కంటే బోధన సిబ్బంది దే కీలకమైన పాత్ర అని కూడా శ్రీ జగ్ దీప్ ధన్ ఖడ్ అన్నారు.

మార్పు రావాలి అంటే అన్నిటి కంటే ప్రభావ శీలం అయినటువంటి యంత్రాంగం విద్య యే అని శ్రీ జగ్ దీప్ ధన్ ఖడ్ అభివర్ణిస్తూ చదువు కోవడం వల్ల జ్ఞానాన్ని ప్రాప్తింప చేసుకోవడం తో పాటు వికాసానికి, సశక్తీకరణ కు మరియు సామాజిక పరివర్తన కు మూలస్తంభం గా విద్య ఉంటుందన్నారు. విద్య ఎటువంటి తాళం చెవి అంటే అది ప్రగతి , సమృద్ధి , సాధికారిత ల తలుపుల ను తెరుస్తుంది అని ఆయన పేర్కొన్నారు. "విద్య అతి పెద్ద హక్కు మరియు కానుక. విద్య ను మించిన మరే మౌలిక మైన హక్కు ఏదీ ఉండబోదు, విద్య కంటే పెద్ద దానం ఏదీ ఉండజాలదు" అని ఆయన అన్నారు.

చంద్రయాన్ యాత్ర నుండి ఉప రాష్ట్రపతి ప్రేరణ ను పొందుతూ, చంద్రయాన్ ప్రస్థానం లో ఆదిలో అపజయాలు ఎదురైన తరువాత చంద్రగ్రహం యొక్క దక్షిణ ధ్రువ ప్రాంతం లో అది సులభం గా దిగింది అని శ్రీ జగ్ దీప్ ధన్ ఖడ్ గుర్తు కు తీసుకు వచ్చారు. సాఫల్యాని కి అత్యంత ముఖ్యమైందిగా వైఫల్యాన్ని లెక్క లోకి తీసుకోవాలని విద్యార్థుల ను శ్రీ జగ్ దీప్ ధన్ ఖడ్ కోరారు. ఆధునిక ప్రపంచం లో జటిలత ల ను ఎదురరకోవడం కోసం ఆటుపోటుల ను ఎదుర్కొనే మనస్తత్వం అలవరచుకోవడం ఎంతైనా అవసరం అని ఆయన చెప్పారు.

భారతదేశం లో విద్య రంగం లో క్రొత్త విద్య విధానం (ఎన్ఇపి) ది కీలకమైన పాత్ర అని శ్రీ జగ్ దీప్ ధన్ ఖడ్ చెప్తూ, ఎన్ఇపి ఒక పరివర్తనకారి మార్పు తాలూకు గళం గా ఉంది. అది శిక్షార్థుల కు సమగ్ర వికాసాన్ని ప్రోత్సహిస్తుంది; అలాగే 21 వ శతాబ్ది తాలూకు సవాళ్ళ ను ఎదుర్కోవడం కోసం సన్నద్ధమైన ఒక చైతన్యభరిత సమాజాన్ని అది తీర్చిదిద్దుతుంది అని ఉప రాష్ట్రపతి అన్నారు. నేర్చుకోవడాని కి సంబంధించి సరళమైన మార్గాల ను నిర్మించడం పట్ల, సాంకేతికత ను సమీకరించడం పట్ల, వేరు వేరు అవసరాల ను మరియు ఆకాంక్షల ను గుర్తించడం పట్ల ఎన్ఇపి లో శ్రద్ధ తీసుకోవడమైంది అని ఆయన అన్నారు.

# దుబాయ్‌లో అరేబియన్ ట్రావెల్ మార్ట్ 2024లో పర్యాటక మంత్రిత్వ శాఖ

న్యూఢిల్లీ, మే 7:మే 6 నుండి మే 9, 2024 వరకు దుబాయ్‌లో జరుగుతున్న అరేబియన్ ట్రావెల్ మార్ట్ 2024లో భారత ప్రభుత్వ పర్యాటక మంత్రిత్వ శాఖ పాల్గొంటోంది. ఈ ఈవెంట్ మిడిల్ ఈస్ట్ టూరిజం మార్కెట్‌లో భారతదేశం యొక్క ఉనికిని బలోపేతం చేయడంలో ఒక ముఖ్యమైన దశను సూచిస్తుంది.

ఇన్‌క్రెడిబుల్ ఇండియా పెవిలియన్‌ను ఈరోజు దుబాయ్‌కి భారత కౌన్సుల్ జనరల్ శ్రీ సతీష్ కుమార్ శివన్ ప్రారంభించారు. యూఏఈ మార్కెట్ మొత్తాన్ని ఆక్రమించుకోవడమే లక్ష్యంగా పెవిలియన్ అద్భుతంగా ఎంట్రీ ఇచ్చింది. టూర్ ఆపరేటర్లు, లగ్జరీ హోటళ్లు, వెల్‌నెస్ రిసార్ట్‌లు మరియు ఇండియన్ రైల్వే క్యాటరింగ్ అండ్ టూరిజం కార్పొరేషన్‌తో కూడిన ప్రతినిధి బృందానికి నాయకత్వం వహిస్తున్న భారతదేశం 365 రోజుల గమ్యస్థానంగా తనను తాను ప్రదర్శించుకోవడానికి సిద్ధంగా ఉంది.

అంతగా తెలియని ఇంకా రిఫ్రెష్ గమ్యస్థానాలను హైలైట్ చేస్తూ, పర్యాటక మంత్రిత్వ శాఖ అరేబియా ట్రావెల్ మార్ట్‌లో 'కూల్ సమ్మర్స్ ఆఫ్ ఇండియా' ప్రచారాన్ని ప్రారంభించింది. ఈ డిజిటల్ ప్రచారం హిమాలయాలతో సహా హిల్ రిసార్ట్‌లలో దాని ఆఫర్‌లను నొక్కి చెబుతూ, వేసవి ప్రయాణానికి భారతదేశం చాలా వేడిగా ఉందనే భావనను సవాలు చేస్తుంది. ఈ ప్రచారం ఏడాది పొడవునా భారతదేశాన్ని సంపూర్ణ గమ్యస్థానంగా ప్రచారం చేయడానికి ప్రయత్నిస్తుంది.

అరేబియన్ ట్రావెల్ మార్ట్ 2024లో భారతదేశం పాల్గొనడం పర్యాటక పరిశ్రమ మరియు ఆర్థిక వ్యవస్థకు అపారమైన సామర్థ్యాన్ని కలిగి ఉంది. ఈ ఈవెంట్ భారతీయ పర్యాటక క్రీడాకారులకు వారి సమర్పణలను ప్రదర్శించడానికి, పరిశ్రమలో పొత్తులను ఏర్పరచు కోవడానికి మరియు MENA ప్రాంతం నుండి సందర్శకులను ఆకర్షించడానికి ఒక వేదికను అందిస్తుంది. ఇది ఆదాయాన్ని పెంచుతుందని మరియు పర్యాటక రంగంలో ఉద్యోగాల కల్ప నను ప్రోత్సహిస్తుందని భావిస్తున్నారు.

# SNC మరియు INA లకు జోర్డాన్ సాయుధ దళాల శిక్షణా ప్రతినిధి బృందం తొలి సందర్శన



న్యూఢిల్లీ, మే 7: Cdr Hazem మైతా నేతృత్వంలోని ముగ్గురు సభ్యుల జోర్డాన్ సాయుధ దళాల శిక్షణా ప్రతినిధి బృందం 29 ఏప్రిల్ నుండి 04 మే 24 వరకు సదరన్ నావల్ కమాండ్, కొచ్చి మరియు ఇండియన్ నేవల్ అకాడమీ, ఎజిమలలను సందర్శించింది. ఈ తొలి పర్యటన సైనిక శిక్షణా మార్పిడిని లక్ష్యంగా చేసుకుంది. మార్చి 23న రెండు దేశాల మధ్య రక్షణ సహకారంపై రెండవ సంప్రదింపుల సమావేశం. కొచ్చిలోని Cdrలోని వృత్తిపరమైన శిక్షణా పాఠశాలల్లోని వివిధ శిక్షణా కేంద్రాలను ప్రతినిధి బృందం సందర్శించింది. ముఖ్యమైన అంశాలలో సిమ్యులేటర్‌లతో పరిచయం, వృత్తిపరమైన పరస్పర చర్యలు మరియు VBSS & డైవింగ్ ఆప్‌ల ప్రదర్శన ఉన్నాయి. స్వదేశీ విమాన వాహక నౌక INS విక్రాంత్ మరియు కొచ్చిన్ షిప్‌యార్డ్ లిమిటెడ్‌లోని ఓడ మరమ్మతు సౌకర్యాల గైడెడ్ టూర్ కూడా నిర్వహించబడింది. భారత నావికాదళం ఢ జోర్డాన్ సాయుధ దళాల మధ్య నౌకాదళ శిక్షణ మరియు వృత్తిపరమైన కోర్సులలో నిమగ్నత మార్గాలపై ప్రతినిధి బృందం సిఎండి శ్రీతను గురు, సిఎమ్‌డి శిక్షణ, సదరన్ నావల్ కమాండ్‌తో సంభాషించింది.

INA వద్ద, ప్రతినిధి బృందం INA యొక్క కమాండెంట్ VAdm వినీత్ మెక్‌కార్టీని పిలిచింది మరియు శిక్షణ పద్ధతులు, నాయకత్వ వ్యూహాలు మరియు కార్యాచరణ అనుభవాలపై అంతర్దృష్టులను పంచుకుంది. అకాడమీ యొక్క అత్యాధునిక శిక్షణా సౌకర్యాలపై వారికి అంతర్దృష్టి అందించబడింది మరియు ఉత్తమ అభ్యాసాలపై చర్చలు జరిగాయి. జోర్డాన్ సాయుధ దళాల శిక్షణా ప్రతినిధి బృందం పర్యటన రెండు దేశాల మధ్య రక్షణ సహకారం యొక్క విస్తృత పరిధి కింద భారత నావికాదళం మరియు జోర్డాన్ సాయుధ దళాల మధ్య సహకారాన్ని మరింత లోతుగా చేయడంలో ఒక ముఖ్యమైన దశను సూచిస్తుంది.

# భారత్-ఘానా జాయింట్ ట్రేడ్ కమిటీ 4వ సెషన్ అక్రాలో



న్యూఢిల్లీ, మే 7:భారత ప్రభుత్వంలోని వాణిజ్య మరియు పరిశ్రమల మంత్రిత్వ శాఖ అదనపు కార్యదర్శి శ్రీ అమర్‌దీప్ సింగ్ భాటియా నేతృత్వంలోని భారతదేశం నుండి ఏడుగురు సభ్యుల ప్రతినిధి బృందం రిపబ్లిక్ ఆఫ్ ఘనాకు భారత హైకమిషనర్ శ్రీ మనీష్ గుప్తా మరియు ఆర్థిక సలహాదారు, డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఇండియా వాణిజ్యం, శ్రీమతి ప్రియా పి. నాయర్ 2024 మే 2వ తేదీ నుండి 3వ తేదీ వరకు అక్రాలో వారి ఘనా ప్రత్యర్థులతో జాయింట్ ట్రేడ్ కమిటీ (JTC సమావేశాన్ని నిర్వహించారు. JTCకి వాణిజ్యం మరియు పరిశ్రమల డిప్యూటీ మంత్రి, ఘనా రిపబ్లిక్, గౌరవనీయుడు . మైఖేల్ ఓకీరే-బాఫీ; మరియు అదనపు కార్యదర్శి, వాణిజ్య శాఖ, శ్రీ అమర్‌దీప్ సింగ్ భాటియా.

ఒక సమగ్ర సంభాషణలో, ద్వైపాక్షిక వాణిజ్యం మరియు పెట్టుబడి సంబంధాలలో ఇటీవలి పరిణామాలపై ఇరుపక్షాలు ఒక వివరణాత్మక సమీక్షను చేపట్టాయి మరియు తదుపరి విస్తరణ కోసం ఉపయోగించని విస్తారమైన సామర్థ్యాన్ని గుర్తించాయి. ఘనా యొక్క ఘనా ఇంటర్‌బ్యాంక్ పేమెంట్ అండ్ సెటిల్‌మెంట్ సిస్టమ్స్‌పై నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ యొక్క యూనిఫైడ్ పేమెంట్ ఇంటర్‌ఫేస్ యొక్క కార్యాచరణ కోసం 6 నెలల వ్యవధిలో వేగంగా పని చేయడానికి ఇరుపక్షాలు అంగీకరించాయి. డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ సొల్యూషన్స్‌పై అవగాహన ఒప్పందం యొక్క అవకాశాలకు సంబంధించి ఇరుపక్షాలు చర్చలు జరిపాయి; స్థానిక కరెన్సీ సెటిల్‌మెంట్ సిస్టమ్ మరియు ఆఫ్రికన్ కాంటినెంటల్ ఫ్రీ ట్రేడ్ అగ్రిమెంట్ అందించే అవకాశాలపై కూడా చర్చించారు.

ద్వైపాక్షిక వాణిజ్యం మరియు పరస్పర ప్రయోజనకరమైన పెట్టుబడులు రెండింటినీ పెంపొందించడానికి రెండు వైపులా దృష్టి సారించాల్సిన అనేక రంగాలను గుర్తించారు. వీటిలో ఫార్మాస్యూటికల్స్, హెల్త్‌కేర్, ఇన్ఫర్మేషన్ అండ్ కమ్యూనికేషన్ టెక్నాలజీ, అగ్రికల్చర్ అండ్ ఫుడ్ ప్రాసెసింగ్, పునరుత్పాదక ఇంధనం, పవర్ సెక్టార్, డిజిటల్ ఎకానమీ మరియు డిజిటల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, క్రిటికల్ మినరల్స్, టెక్స్‌టైల్స్ మరియు గార్మెంట్స్ మొదలైన వాటిలో సహకారం ఉన్నాయి.

భారతదేశం నుండి అధికారిక ప్రతినిధి బృందంలో జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా, EXIM బ్యాంక్ మరియు ఇండియన్ ఫార్మకోపోయియా కమిషన్ అధికారులు ఉన్నారు. భారతదేశం మరియు ఘనా అధికారులు JTC యొక్క కార్యకలాపాలలో చురుకుగా నిమగ్నమయ్యారు.

ఆఫ్రికా ప్రాంతంలో ఘనా భారతదేశానికి ముఖ్యమైన వాణిజ్య భాగస్వామి. భారతదేశం మరియు ఘనా మధ్య ద్వైపాక్షిక వాణిజ్యం 2022-23లో USD 2.87 బిలియన్లుగా ఉంది. భారతదేశం ఘనాలో ప్రముఖ పెట్టుబడిదారుగా నిలుస్తుంది మరియు మూడవ అతిపెద్ద పెట్టుబడిదారుగా ఉద్భవించింది. ఈ పెట్టుబడులు ఫార్మాస్యూటికల్స్, నిర్మాణం, తయారీ, వాణిజ్య సేవలు, వ్యవసాయం, పర్యాటకం మరియు మరిన్నింటిని కలిగి ఉన్న విభిన్న రంగాలలో ప్రయాణిస్తాయి.

భారతదేశం-ఘానా ఏఅ యొక్క 4వ సెషన్ యొక్క చర్చలు రెండు దేశాల మధ్య స్నేహపూర్వక మరియు ప్రత్యేక సంబంధాలను సూచిస్తూ స్నేహపూర్వకంగా మరియు ముందుకు సాగాయి. పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించడంలో, వాణిజ్యం మరియు పెట్టుబడులను పెంపొందించడంలో మరియు ప్రజల పరిచయాలను మెరుగుపరచడంలో మరింత సహకారం కోసం ఉత్సాహభరితమైన స్పందన వచ్చింది.

# కేరళ తీరంలో ఆరుగురు భారతీయులతో కూడిన ఇరాన్ పడవను ICG అదుపులోకి తీసుకుంది

న్యూఢిల్లీ, మే 7:ఇండియన్ కోస్ట్ గార్డ్ (ఎఅఉ) మే 05, 2024 ఆలస్యంగా కేరళ తీరంలో బేపూర్‌కు పశ్చిమాన ఆరుగురు భారతీయ సిబ్బందితో ఒక ఇరానియన్ ఫిషింగ్ నౌకను అదుపులోకి తీసుకుంది. వేగవంతమైన సముద్ర-గాలి సమన్వయ ఆపరేషన్‌లో ICG యొక్క నౌకలు మరియు విమానాలు పాల్గొన్నాయి.

పడవను అడ్డగించిన తర్వాత, ఒక ICG బృందం నౌకను ఎక్కి, ఏదైనా దేశ వ్యతిరేక కార్యకలాపాల ప్రమేయాన్ని తనిఖీ చేయడానికి దానిని క్షుణ్ణంగా పరిశోధించింది. ఈ పడవ యజమాని ఇరాన్ స్పాన్సర్ అని తేలింది, అతను తమిళనాడు నుండి ఈ భారతీయ మత్స్యకారులతో ఒప్పందం కుదుర్చుకున్నాడు మరియు ఇరాన్ తీరంలో చేపల వేట కోసం వారికి ఇరాన్ వీసాలు జారీ చేశాడు.

స్పాన్సర్ వారి పాస్‌పోర్ట్‌లను జప్తు చేయడంతో పాటు వారితో కనీస జీవన పరిస్థితులను దూరం చేసి, అసభ్యంగా ప్రవర్తించారని సిబ్బంది ఆరోపించారు.

అదే బోటులో ఇరాన్ నుంచి భారత్‌కు పారిపోవాలని నిర్ణయించుకున్నట్లు సిబ్బంది తెలిపారు. అదుపులోకి తీసుకున్న నౌకను తదుపరి విచారణ కోసం మే 06, 2024న సురక్షితంగా కొచ్చికి తీసుకువచ్చారు.

# గాలివాన భీభత్సం



మహబూబ్‌నగర్, మే 7::అచ్చంపేట మండల పరిధిలోని నడింపల్లి గ్రామంలో సోమవారం రాత్రి కురిసిన గాలివానకి ఇంటి పైకప్పులు రేకులు కొట్టుకపోయాయి. నాగర్ కర్నూల్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గువ్వల బాలరాజు మంగళవారం ఉదయం పలు ఇండ్లను పరిశీలించారు.

రేకులు కొట్టుకపోయిన ఇళ్లకు మళ్లి రేకులు వేసుకునేందుకు సహాయం చేస్తానని బాధితులకు భరోసా కల్పించారు. అ రేకులు కొట్టుకపోయిన వారికి అండగా ఉంటానని, మనోధైర్యంగా ఉండాలని వారికి భరోసా కల్పించారు. ఆయన వెంట మున్సిపల్ చైర్మన్ నరసింహ గౌడ్, పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# వడ దెబ్బతో ఉపాధి కూలీ మృతి

భీంపూర్, మే 7(ప్రభన్యూస్): వడ దెబ్బతో ఉపాధి హామీ పనులకు వెళ్లిన కూలీ మస్కాపూరి ఇస్తారి(35) మృతి చెందాడు. ఆర్లిటి గ్రామానికి చెందిన మస్కాపురి ఇస్తరి రోజు మాదిరిగానే ఉపాధి హామీ పథకంలో భాగంగా శనివారం ఉపాధి పనికి వెళ్ళాడు. పనులు చేస్తున్న నేపథ్యంలో కాస్త చెక్కరగా ఉందని తోటి కూలీ కి చెప్పాడు ఎలాగోలా పని ముగించుకొని ఇంటికి వచ్చాడు.

ఇంటికివచ్చిన కాసేపటికి వాంతులు రావడంతో ఇంటి వద్ద ప్రథమ చికిత్స చేశారు. అయినా వాంతులు తగ్గక పోయే సరికి శనివారం రాత్రి సమయం లో 108 లో అదిలాబాద్ లోని రిమ్స్‌కి తరలించారు. చికిత్స పొందుతూ సోమవారం రాత్రి మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు.

# న్యూఢిల్లీలోని జిఎస్‌టి అప్పిలేట్ ట్రిబ్యునల్ మొదటి అధ్యక్షురాలిగా జస్టిస్ (రిటైర్డ్) సంజయ కుమార్ మిశ్రాతో నిర్మలా సీతారామన్ ప్రమాణ స్వీకారం



న్యూఢిల్లీ, మే 7:కేంద్ర ఆర్థిక మరియు కార్పొరేట్ వ్యవహారాల మంత్రి శ్రీమతి. ఈరోజు న్యూఢిల్లీలో జిఎస్టి అప్పిలేట్ ట్రిబ్యునల్ (జిఎస్‌టిఎటి) అధ్యక్షుడిగా జస్టిస్ (రిటైర్డ్) సంజయ కుమార్ మిశ్రాతో నిర్మలా సీతారామన్ సమగ్రత మరియు గోప్యత ప్రమాణం చేయించారు. జస్టిస్ (రిటైర్డ్.) మిశ్రా నియామకం GST-సంబంధిత వివాదాలను పరిష్కరించడానికి కీలకమైన సంస్థ అయిన GSTAT యొక్క కార్యాచరణ ప్రారంభాన్ని సూచిస్తుంది.

GSTAT అనేది సెంట్రల్ గూడ్స్ అండ్ సర్వీసెస్ టాక్స్ యాక్ట్, 2017 ప్రకారం స్థాపించబడిన అప్పీలేట్ అథారిటీ, ఇది మొదటి అప్పీలేట్ అథారిటీ ఆదేశాలకు వ్యతిరేకంగా పేర్కొన్న చట్టం మరియు సంబంధిత రాష్ట్ర/కేంద్ర పాలిత ప్రాంతాల GST చట్టాల క్రింద వివిధ అప్పీళ్లను వినడానికి. ఇది ప్రిన్సిపల్ బెంచ్ మరియు వివిధ రాష్ట్ర బెంచ్‌లను కలిగి ఉంటుంది. GST కౌన్సిల్ ఆమోదం ప్రకారం, న్యూఢిల్లీలో ఉన్న ప్రిన్సిపల్ బెంచ్ మరియు దేశవ్యాప్తంగా వివిధ ప్రదేశాలలో 31 రాష్ట్ర బెంచ్‌లను ప్రభుత్వం నోటిఫై చేసింది. జ్యుడీషియల్ సభ్యులు మరియు సాంకేతిక సభ్యుల నియామక ప్రక్రియ ఇప్పటికే పురోగతిలో ఉంది. ట్రిబ్యునల్ GST వివాదాలకు వేగ వంతమైన, న్యాయమైన, న్యాయబద్ధమైన మరియు సమర్థవంతమైన పరిష్కారాన్ని నిర్ధారిస్తుంది, అంతేకాకుండా ఉన్నత న్యాయస్థానాలపై భారాన్ని గణనీయంగా తగ్గిస్తుంది. GSTAT స్థాపన భారతదేశంలో GST వ్యవస్థ యొక్క ప్రభావాన్ని మరింత మెరుగుపరుస్తుంది మరియు దేశంలో మరింత పారదర్శక మరియు సమర్థవంతమైన పన్ను వాతావరణాన్ని ప్రోత్సహిస్తుంది. GSTAT యొక్క మొదటి ప్రెసిడెంట్, జస్టిస్ (రిటైర్డ్.) మిశ్రా జార్ఖండ్ హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి మరియు గౌరవనీయమైన ప్రధాన న్యాయమూర్తి నేతృత్వంలోని సెర్చ్-కమ్-సెలక్షన్ కమిటీచే ఎంపిక చేయబడింది.

# ఆస్తిపాస్తులపై సీబీఐ విచారణకు సిద్ధమా..బండి సంజయ్



కరీంనగర్, మే 7:వంద రోజుల్లో 6 గ్యారంటీలను అమలు చేస్తామని మోసం చేసిన ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తుంటే కాంగ్రెస్ నేతలు నా ఆస్తిపాస్తుల పై చేస్తున్నఅవినీతి ఆరోపణలపై సీబీఐ విచారణ కోరేందుకు నేను సిద్ధంగా ఉన్నానని కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ సవాల్ విసిరారు. మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ సిబిఐ విచారణకు నేను సిద్ధం మరి మీ ఆస్తిపాస్తులు, అవినీతి, బినామీ ఆస్తులపై విచారణకు సిద్ధమా అని ప్రశ్నించారు.

మీరు ఓకే అంటే సీబీఐకి లేఖ రాసేందుకు నేను సిద్ధమన్నారు. దమ్ముంటే నా సవాల్ ను స్వీకరించాలన్నారు. కరీంనగర్ లో గరీబోళ్ల బిడ్డకు, గడీల వారసులకు మధ్య ఎన్నికల పోరు జరుగుతోందని, ఎవరి పక్షాన నిలిచి ఓటేస్తారో ఆలోచించుకోవాలని ప్రజలను కోరారు. దేశంలో ఎన్నికలు సైతం నరేంద్రమోదీకి, రాహుల్ గాంధీకి మధ్య జరుగుతున్నాయని, ఎవరి నాయకత్వం కావాలో ఆలోచించుకోవాలన్నారు. కేసీఆర్ పెద్ద డ్రామా ఆర్టిస్టు అని, అవినీతికి కేరాఫ్ అడ్రస్ అన్నారు.

తనను, తన కుటుంబాన్ని అరెస్ట్ చేయకుండా ఉండేందుకు సీబీఐని రాష్ట్రంలోకి అడుగుపెట్టకుండా ఉత్తర్వులు ఇచ్చిన కేసీఆర్ సిగ్గులేకుండా తాను సుద్ధపూసనని, తనను అరెస్ట్ చేసేందుకు మోడీ కుట్ర చేస్తున్నారని చెబుతున్నారని విమర్శించారు. 6 గ్యారంటీల పేరుతో కాంగ్రెస్ పార్టీ ప్రజలను నిలువునా మోసం చేస్తుందన్నారు. జూన్ 4 న కాంగ్రెస్‌కు గుణపాఠం తప్పదన్నారు. అవినీతి, కుంభకోణాలు, వారసత్వ పాలనతో దేశాన్ని భ్రష్టు పట్టించిన కాంగ్రెస్ కు ఎక్స్‌పైరీ డేట్ వచ్చేసిందన్నారు. రేపు ఉదయం 8 గంటలకే నరేంద్రమోదీ వేములవాడకు వస్తున్నారన్నారు. వేములాడ రాజన్నను దర్శించుకుని 9 గంటలకు వేములాడ బాలానగర్ కోర్టు వద్దనున్న మైదానంలో జరిగే భారీ బహిరంగ సభలో పాల్గొంటారన్నారు. ఎండలున్న నేపథ్యంలో బహిరంగ సభకు వస్తున్న వారి కోసం కూలర్లు, మజ్జిగ ప్యాకెట్లు, మంచి నీళ్లను అందుబాటులో ఉంచుతున్నామన్నారు. ప్రజలు వేలాదిగా తరలివచ్చి సభను విజయవంతం చేయాలని కోరారు.

# కాంగ్రెస్ వస్తే మళ్లీ దేశమంతా బాంబులు పేలుతాయి

**– బీజేపీ ఎంపీ అభ్యర్థి రఘునందన్‌రావు**

సంగారెడ్డి మే 7 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );: ఎన్నికల ప్రచారంలో భాగంగా మెదక్ బీజేపీ ఎంపీ అభ్యర్థి రఘు నందన్‌రావు కు మద్దతుగా తమిళ నాడు బీజేపీ అధ్యక్షుడు అన్నామలై మంగళవారం సంగారెడ్డి లో నిర్వ హించిన బైక్ ర్యాలీ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రఘునందన్‌రావు మాట్లాడుతూ.. కాంగ్రెస్ వస్తే అయోధ్య స్థానంలో మళ్లీ బాబ్రీ మసీదు కడతారని, మళ్లీ దేశమంతా బాంబులు పేలుతాయని అన్నారు. అదే బీజేపీ అధికారంలోకి వస్తే కేవలం దీపావళికి మాత్రమే బాంబులు పేలుతాయన్నారు. బీజేపీ నుంచి రాజకీయం మొదలు పెట్టిన జగ్గారెడ్డి బీజేపీ లేదని మాట్లాడు తున్నారని, సంగారెడ్డి హిందువుల అడ్డ అని పేర్కొన్నారు. అయోధ్య ప్రారంభానికి కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఎందుకు రాలేదని ప్రశ్నించారు. జగ్గారెడ్డి తల్లిపాలు తాగి రొమ్ము గుద్దుతున్నారని, సంగారెడ్డిని జగ్గారెడ్డి బహిష్కరించడం కాదు.. ప్రజలే జగ్గారెడ్డిని బహిష్కరించారని రఘునందన్‌రావు వ్యాఖ్యానించారు.

**అన్నమలై కామెంట్స్..**

45 డిగ్రీల ఎండలో కూడా ఇక్కడ కార్యకర్తలు సూర్యుడినే భయపెడు తున్నారని.. ఉప ఎన్నికల్లో రఘునం దన్ రావు ఎంటనేది అందరికీ తెలిసిపోయిందని అన్నమలై అన్నారు. వచ్చే అసెంబ్లీ ఎలక్షన్స్‌లో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని, ఎన్నికలు అయ్యాక మిగిలిన పార్టీలో ఎవరు ప్రధాని అని గొడవలు జరుగు తున్నాయని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్‌లో రాహుల్ కూడా అయోమయంలో ఉన్నారని, తెలంగాణలో అభివృద్ధి కావాలంటే కమలం వికసించాలని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ ఇచ్చిన గ్యారంటీలు ఇంకా అమలు కాలేదని విమర్శించారు. అబద్ధాలతో ప్రభుత్వాన్ని అందుకున్నారని, దేశ భవిష్యత్తు రక్షణ కావాలంటే అది మోదీతోనే సాధ్యమని అన్నారు. కాంగ్రెస్‌కు రామ మందిరాన్ని తాకే హక్కు కూడా లేదన్నారు. మేము రక్తం చిందించి తెచ్చిన అన్ని చట్టాలను కాంగ్రెస్ వస్తే రద్దు చేస్తుందని.. బీజేపీ మతాలకు అతీతమైన పార్టీ అని అన్నమలై వ్యాఖ్యానించారు.

**ప్రభుత్వ పథకాలు ఆపాలని ఎన్నికల సంఘం ఆదేశాలు ఇవ్వలేదు : ముఖేష్‌కుమార్ మీనా**

అమరావతి, మే 7: ఏపీలో ఎన్నికల నేపథ్యంలో ప్రభుత్వ పథకాలు ఆపాలని కేంద్ర ఎన్నికల సంఘం ఎలాంటి ఆదేశాలు ఇవ్వలేదని రాష్ట్ర ఎన్నికల అధికారి ముఖేష్‌కుమార్ మీనా వెల్లడించారు. కొంతకాలం తరువాత ఇవ్వాలని ఆదేశించిందని పేర్కొన్నారు. విజయవాడలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏపీలో పోస్టల్ బ్యాట్‌కోసం 4. 30 లక్షల మంది దరఖాస్తు చేసుకోగా 3.30 లక్షల మంది ఓటు హక్కును సద్వినియోగ పరుచుకున్నారని ఆయన వివరించారు. పోస్టల్ బ్యాలెట్ పూర్తికాగా అవసరమైతే 9వ తేదీ వరకు పొడిగిస్తామని తెలిపారు.

# అక్రా లో జరిగిన ఇండియా-ఘనా జాయింట్ ట్రేడ్ కమిటీయొక్క నాలుగో సమావేశం

న్యూఢిల్లీ, మే 7:భారత ప్రభుత్వం లో వాణిజ్యం మరియు పరిశ్రమ మంత్రిత్వ శాఖ వాణిజ్య విభాగ అడిశనల్ సెక్రెటరి శ్రీ అమర్ దీప్ సింహ్ భాటియా నాయకత్వం లో ఏడుగురు సభ్యుల ప్రతినిధి వర్గం, ఘనా గణతంత్రం లో భారతదేశ హై కమిశనర్ శ్రీ మనీష్ గుప్త, వాణిజ్య విభాగం లో ఆర్థిక సలహాదారు ప్రియ పి. నాయర్ గారు లతో కలసి 2024 మే నెల 2 వ తేదీ మరియు 3 వ తేదీల లో అక్రా లో వారి కోవ కు చెందిన అధికారుల తో ఒక సంయుక్త వ్యాపార సంఘం (జెటిసి) సమావేశం లో పాల్గొన్నారు.

జెటిసి కి సహ అధ్యక్షత ను ఘనా గణతంత్రం లో వాణిజ్యం మరియు పరిశ్రమ శాఖ డిప్యూటీ మినిస్టర్ శ్రీ మైకేల్ ఓకరె-బాఫీ మరియు వాణిజ్య విభాగం అడిశనల్ సెక్రెటరి శ్రీ అమర్ దీప్ సింహ్ భాటియా లు వహించారు.

ద్వైపాక్షిక వాణిజ్యం మరియు పెట్టుబడి సంబంధాల లో ఇటీవల చోటు చేసుకొన్న ఘటనల క్రమాన్ని రెండు పక్షాలు క్షుణ్ణం గా సమీక్షించాయి; మరింత గా విస్తరణ కు గల అవకాశాల ను వినియోగించుకోవాలి అని గుర్తించడమైంది. నేశనల్ పేమెంట్స్ కార్పొరేశన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పిసిఐ) కు చెందిన యూనిఫైడ్ పేమెంట్ ఇంటర్‌ఫేస్ (యుపిఐ) ని ఘనా లో గల ఘనా ఇంటర్ బ్యాంక్ పేమెంట్ ఎండ్ సెటిల్‌మెంట్ సిస్టమ్స్ (జిహెచ్ఐపిఎస్ఎస్) లో పని చేయించే దిశ గా సంబంధి కార్యాల ను శీఘ్ర గతి న చేపట్టాలని ఇరు పక్షాలు సమ్మతి ని వ్యక్తం చేశాయి. డిజిటల్ ట్రాన్స్ ఫర్ మేషన్ సొల్యూశన్స్ మరియు లోకల్ కరెన్సీ సెటిల్ మెంట్ సిస్టమ్ లపై అవగాహన పూర్వక ఒప్పంద పత్రాల (ఎమ్ఒయు స్) ను కుదుర్చుకొనేందుకు గల అవకాశాల పై ఉభయ పక్షాలు చర్చలు జరిపాయి. అలాగే ఆఫ్రికన్ కాంటినెంటల్ ఫ్రీ ట్రేడ్ అగ్రిమెంట్ (ఎఎఫ్‌సిఎఫ్‌టిఎ) ప్రసాదిస్తున్న అవకాశాల విషయం లోను చర్చోపచర్చలు జరిగాయి.

ద్వైపాక్షిక వ్యాపారాన్ని మరియు పరస్పరం లాభదాయకం కాగల పెట్టుబడుల ను వృద్ధి చెందింప చేసుకోవడం కోసం శ్రద్ధ వహించవలసిన అనేక రంగాల ను రెండు పక్షాలు గుర్తించాయి. ఈ తరహా రంగాల లో ఔషధ నిర్మాణం, ఆరోగ్య సంరక్షణ, ఇన్‌ఫర్ మేషన్ ఎండ్ కమ్యూనికేశన్ టెక్నాలజీ, వ్యవసాయం, ఫూడ్ ప్రాసెసింగ్, నవీకరణ యోగ్య శక్తి, విద్యుత్తు రంగం, డిజిటల్ ఇకానమి, ఇంకా డిజిటల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, క్రిటికల్ మినరల్స్, వస్త్రాలు మరియు దుస్తులు మొదలైనవి ఉన్నాయి.

భారతదేశం నుండి ఆధికారిక ప్రతినిధి వర్గం లో సభ్యులు గా భారతీయ భూ వైజ్ఞానిక సర్వేక్షణ (జిఐఎస్), ఎక్సిమ్ బ్యాంక్ మరియు ఇండియన్ ఫార్మాకోపియా కమిశన్ లకు చెందిన అధికారులు ఉన్నారు. జెటిసి లో జరిగిన చర్చల లో భారతదేశాని కి మరియు ఘనా కు చెందిన అధికారులు చురుకు గా పాలుపంచుకొన్నారు.

ఆధికారిక ప్రతినిధి వర్గం వెంట భారతదేశ పరిశ్రమ సమాఖ్య (సిఐఐ) నాయకత్వం లోని ఒక వ్యాపారుల ప్రతినిధి వర్గం కూడా ఈ కార్యక్రమం లో పాలుపంచుకొంది. సిఐఐ ప్రతినిధి వర్గం లో విద్యుత్తు, ఫిన్ టెక్, టెలికమ్యూనికేశన్స్, ఎలక్ట్రికల్ మశీనరి, ఔషధ నిర్మాణ రంగాల వంటి పలు రంగాల కు చెందిన ప్రతినిధులు ఉన్నారు.

వ్యాపారుల ప్రతినిధి వర్గం సభ్యులు ఎఎఫ్‌సిఎఫ్‌టిఎ సెక్రెటరి జనరల్ తో మరియు ఆయన బృందం లోని అధికారుల తో భేటీ అయ్యారు. ఈ సందర్భం లో ఒక ఎమ్ఒయు పై సంతకాలు, ప్రమాణాల నిర్దేశం, పెట్టుబడులు, భారతదేశం లో ఏర్పాటయ్యే వ్యాపార సంబంధి కార్యక్రమాల లో పాలుపంచుకోవడం, ఎఎఫ్‌సిఎఫ్‌టిఎ కు మరియు భారతదేశాని కి మధ్య అనుబంధాన్ని విస్తృత పరచుకోవడం గురించి చర్చించడమైంది. చర్చల ను ముందుకు తీసుకు పోయేందుకు నోడల్ ఆఫీసర్ ల పేర్ల జాబితా ను కూడా ఒక పక్షాని కి మరొక పక్షం ఇచ్చిపుచ్చుకొన్నది.

ఆఫ్రికా ప్రాంతం లో భారతదేశాని కి ఒక ముఖ్యమైన వ్యాపార భాగస్వామి గా ఘనా ఉంది. భారతదేశాని కి మరియు ఘనా కు మధ్య ద్వైపాక్షిక వ్యాపారం 2022-23 లో 2.87 బిలియన్ యుఎస్ డాలర్ స్థాయి లో నమోదైంది. ఘనా లో భారతదేశం ఒక ప్రముఖ పెట్టుబడిదారు గా మరియు మూడో అతి పెద్ద పెట్టుబడిదారు గా ఉంది. ఈ పెట్టుబడులు ఔషధ నిర్మాణం, నిర్మాణ రంగం, తయారీ రంగం, వ్యాపార సేవల రంగం, వ్యవసాయ రంగం, పర్యటన రంగం, ఇంకా అనేక రంగాల లో విస్తరించి ఉన్నాయి.

ఇండియా-ఘనా జెటిసి యొక్క నాలుగో సమావేశం తాలూకు చర్చోపచర్చలు సౌహార్ద భరిత వాతావరణం లో జరిగాయి. దూరదర్శి దృక్పథం తో రెండు దేశాల మధ్య గల మైత్రీపూర్వకమైనటువంటి మరియు విశిష్టమైనటువంటి సంబంధాల కు ప్రతీక గా కూడ ఈ చర్చలు సాగాయి. పెండింగ్ పడ్డ అంశాల పరిష్కారం విషయం లో, వ్యాపారాన్ని మరియు పెట్టుబడి ని పెంపొందింప చేసుకోవడం లో మరియు రెండు దేశాల ప్రజల కు మధ్య పరస్పర సంబంధాల ను ఇప్పటి కంటే అధికం గా మలచుకోవడం లో సహకారం పట్ల ఉత్సాహజనక ప్రతిస్పందన వ్యక్తం అయింది.

# దక్షిణ చైనా సముద్రానికి తూర్పు నౌకాదళ విస్తరణలో భాగంగా భారత నౌకాదళ నౌకలు



న్యూఢిల్లీ, మే 7:భారత నౌకాదళ నౌకలు ఢిల్లీ, శక్తి మరియు కిల్తాన్, ఫ్లాగ్ ఆఫీసర్ కమాండింగ్ ఈస్టర్న్ ఫ్లీట్ నేతృత్వంలోని ఫ్లాగ్ ఆఫీసర్ మే 24న సింగపూర్‌కి చేరుకున్నాయి, రిపబ్లిక్ ఆఫ్ సింగపూర్ నేవీ సిబ్బంది మరియు సింగపూర్‌లోని భారత హైకమిషనర్ ఘన స్వాగతం పలికారు. ఈ పర్యటన దక్షిణ చైనా సముద్రంలో భారత నావికాదళం యొక్క తూర్పు నౌకాదళం యొక్క కార్యాచరణ విస్తరణలో భాగం. ఈ పర్యటన రెండు సముద్ర దేశాల మధ్య సుదీర్ఘమైన స్నేహం మరియు సహకారాన్ని వరుస నిశ్చితార్థాల మరియు కార్యకలాపాల ద్వారా మరింత బలోపేతం చేయడానికి సిద్ధంగా ఉంది. నౌకాశ్రయంలో నౌకల బస సమయంలో, వివిధ కార్యకలాపాలు చేపట్టడానికి ప్రణాళిక చేయబడింది, భారతదేశ హైకమిషన్‌తో పరస్పర చర్యలు, రిపబ్లిక్ ఆఫ్ సింగపూర్ నేవీతో వృత్తిపరమైన పరస్పర చర్యలు అలాగే విద్యాసంస్థలు మరియు ఇతర కార్యకలాపాల మధ్య కమ్యూనిటీ ఔట్రీచ్, రెండు నౌకాదళాల భాగస్వామ్య విలువలను ప్రతిబింబిస్తాయి. భారత నావికాదళం మరియు రిపబ్లిక్ ఆఫ్ సింగపూర్ నేవీ మూడు దశాబ్దాలుగా నిరంతర సందర్శనలు, ఉత్తమ అభ్యాసాల మార్పిడి మరియు పరస్పర శిక్షణా ఏర్పాట్లతో సహకారం, సమన్వయం మరియు సహకారంతో బలమైన సంబంధాలను కలిగి ఉన్నాయి. ప్రస్తుత విస్తరణ రెండు నౌకాదళాల మధ్య బలమైన సంబంధాలను నొక్కి చెబుతుంది.

# BRO తన 65వ రైజింగ్ డేని జరుపుకుంది

న్యూఢిల్లీ, మే 7:బోర్డర్ రోడ్స్ ఆర్గనైజేషన్ (BRO) మే 07, 2024న తన 65వ రైజింగ్ డేని జరుపుకుంటోంది. ఈ దినోత్సవాన్ని పురస్కరించుకుని, రక్షణ కార్యదర్శి శ్రీ గిరిధర్ అరమనే అధ్యక్షతన న్యూఢిల్లీలో ఒక కార్యక్రమం నిర్వహించబడింది. తన ప్రసంగంలో, రక్షణ కార్యదర్శి తన బాధ్యతలను నిర్మానుష్యమైన భూభాగం మరియు కఠినమైన వాతావరణ పరిస్థితుల్లో విజయవంతంగా నిర్వర్తించినందుకు BROని ప్రశంసించారు. సరిహద్దు ప్రాంతాలలో మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల ద్వారా సుదూర ప్రాంతాల సామాజిక-ఆర్థిక పురోగతికి భరోసా ఇవ్వడంతో పాటు దేశ భద్రతలో ప్రధాన పాత్ర పోషిస్తున్న BRO అత్యంత కీలకమైన సంస్థ అని ఆయన పేర్కొన్నారు.

శ్రీ గిరిధర్ అరమనే ప్రాజెక్ట్‌లను సకాలంలో పూర్తి చేసినందుకు BROని అభినందించారు, కర్మయోగులు రికార్డు సమయంలో సరిహద్దు మౌలిక సదుపాయాల అభివృద్ధిని కొనసాగిస్తారనే విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. ప్రాజెక్ట్‌లను వేగంగా పూర్తి చేయడానికి సరికొత్త సాంకేతికత మరియు సాంకేతికతలను అందించాలని, దీని ద్వారా మానవ ప్రయత్నాలు తగ్గించి, మరింత సమర్థవంతంగా ఉపయోగించుకోవాలని ఆయన BROని కోరారు. భవిష్యత్తులో BROకి ఆటోమేషన్ మరియు మెకనైజేషన్ కీలకం అని ఆయన అన్నారు.

సిల్క్యారా టన్నెల్ కూలిపోవడం మరియు సిక్కిం వరదల సమయంలో సహాయ మరియు సహాయ చర్యలలో BRO సిబ్బంది యొక్క విలువైన సహకారాన్ని రక్షణ కార్యదర్శి గుర్తు చేసుకున్నారు. ఎంపిక చేసిన సరిహద్దు గ్రామాల సమగ్ర అభివృద్ధిని ఊహించే వైబ్రంట్ విలేజెస్ ప్రోగ్రామ్‌లో సంస్థ ముఖ్యమైన పాత్ర పోషిస్తుందని ఆయన అన్నారు.

ఈ సందర్భంగా బోర్డర్ రోడ్స్ డైరెక్టర్ జనరల్ లెఫ్టినెంట్ జనరల్ రఘు శ్రీనివాసన్ మాట్లాడుతూ BRO శ్రేణులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. BRO యొక్క పాన్-ఇండియా ఉనికి జాతీయ భద్రత, కనెక్టివిటీ మరియు అభివృద్ధికి దాని నిబద్ధతను ప్రతిబింబిస్తుందని ఆయన పేర్కొన్నారు. 'ఇన్ ది సైలెన్స్ ఆఫ్ అవర్ గ్రేట్ మౌంటెయిన్స్ – వర్క్ స్పీక్స్' అనే ట్యాగ్‌లైన్ దేశంలోని మారుమూల ప్రాంతాలలో నివసించే ప్రజల జీవితాలపై సంస్థ యొక్క అంకితభావం, పట్టుదల మరియు ప్రభావాన్ని తెలియజేస్తుందని ఆయన అన్నారు. 'ప్రజలను అనుసంధానించే ప్రదేశాలను అనుసంధానించడం' కొనసాగించాలని మరియు పురోగతి, శ్రేయస్సు మరియు ఐక్యత యొక్క శాశ్వత వారసత్వాన్ని మిగిల్చేందుకు ప్రతిజ్ఞను పునరుద్ధరించాలని అతను అన్ని శ్రేణులను ప్రోత్సహించాడు.

ఈ కార్యక్రమంలో సెలా టన్నెల్‌పై సంకలనాన్ని అలాగే రక్షణ కార్యదర్శి 'ఊంచిన్ సడకెన్', 'పాత్ ప్రదర్శక్' మరియు 'పాత్ వికాస్' వంటి కొన్ని పుస్తకాలను కూడా ఆవిష్కరించారు. అతను 2023-24 సంవత్సరానికి BRO సిబ్బందికి ఎక్సలెన్స్ అవార్డులను అందజేసి, సంస్థ యొక్క మహిళా సాధకులను సత్కరించారు. సిక్కిం వరదల సమయంలో సెల టన్నెల్ వంటి వివిధ ప్రాజెక్టులలో పనిచేసిన క్యాజువల్ పెయిడ్ లేబర్‌లను కూడా సత్కరించారు.

1960లో కేవలం రెండు ప్రాజెక్టులతో – తూర్పున ప్రాజెక్ట్ టస్కర్ (ప్రస్తుతం వర్తక్) మరియు ఉత్తరాన ప్రాజెక్ట్ బెకన్, ఃఖీా నేడు 11 రాష్ట్రాలు మరియు మూడు కేంద్ర పాలిత ప్రాంతాలలో 18 ప్రాజెక్ట్‌లతో ఒక శక్తివంతమైన సంస్థగా మారింది. ఇది ఇప్పుడు ఎత్తైన ప్రదేశాలలో మరియు కష్టతరమైన మంచుతో కూడిన ప్రాంతాలలో ప్రముఖ ఇన్‌ఫ్రా నిర్మాణ ఏజెన్సీగా దాని ఆధారాలను స్థాపించింది.

BRO ఉత్తర మరియు పశ్చిమ సరిహద్దుల వెంట 9,000 అడుగుల నుండి 19,000 అడుగుల ఎత్తులో రహదారి నిర్మాణం మరియు నిర్వహణ పనులను నిర్వహిస్తుంది, ప్రధానంగా సాయుధ దళాల యొక్క వ్యూహాత్మక అవసరాలను తీర్చడానికి. ఆరు దశాబ్దాలలో, ఇది భారతదేశ సరిహద్దుల వెంబడి ప్రతికూల వాతావరణ మరియు భౌగోళిక పరిస్థితులలో అలాగే భూటాన్, మయన్మార్, ఆఫ్ఘనిస్తాన్ మరియు తజికిస్తాన్‌తో సహా స్నేహపూర్వక దేశాలలో 62,214 కిలోమీటర్ల రోడ్లు, 1,005 వంతెనలు, ఏడు సొరంగాలు మరియు 21 ఎయిర్‌ఫీల్డ్‌లను నిర్మించింది. దేశం యొక్క వ్యూహాత్మక లక్ష్యాలు.


2023-24లో, BRO రూ. 3,611 కోట్ల విలువైన మొత్తం 125 మౌలిక సదుపాయాల ప్రాజెక్టులను పూర్తి చేసింది. ఇందులో బలిపరా -చర్ద్వార్-తవాంగ్ రోడ్డులో అరుణాచల్ ప్రదేశ్‌లోని సెలా టన్నెల్ నిర్మాణం కూడా ఉంది. ఈ సొరంగాన్ని ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఇటీవల ఇటానగర్ నుండి వాస్తవంగా జాతికి అంకితం చేశారు. BRO త్వరలో 4.10-కిమీ పొడవైన షింకున్ లా టన్నెల్ నిర్మాణాన్ని ప్రారంభిస్తుంది. పూర్తయిన తర్వాత, ఈ సొరంగం 15,590 అడుగుల చైనాలోని మిలా టన్నెల్‌ను దాటవేసి 15,800 అడుగుల ఎత్తులో ప్రపంచంలోనే ఎత్తైన సొరంగం అవుతుంది.

BRO రెండు ముఖ్యమైన ఎయిర్‌ఫీల్డ్ ప్రాజెక్ట్‌లను పూర్తి చేసింది, అవి బాగ్‌డోగ్రా మరియు బారక్‌పూర్, దాని అద్భుతమైన ప్రయాణంలో మరో మైలురాయిగా నిలిచింది. ముధ్ ఎయిర్‌ఫీల్డ్ ప్రాజెక్ట్‌కు రక్షా మంత్రి శ్రీ రాజ్‌నాథ్ సింగ్ ఇటీవలే శంకుస్థాపన చేశారు. BRO కేవలం రెండు వర్కింగ్ సీజన్లలో ప్రాజెక్ట్‌ను పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది.

కొన్ని సంవత్సరాలుగా, BRO బడ్జెట్ వ్యయంలో విపరీతమైన పెరుగుదలను చూసింది, సామర్థ్యాలు మరియు ప్రభావంలో చెప్పుకోదగిన పురోగతిని సూచిస్తుంది. ఈ పెరిగిన బడ్జెట్ మద్దతు సంస్థకు కీలకమైన ప్రాజెక్ట్‌లను చేపట్టడానికి, కీలకమైన మౌలిక సదుపాయాల అభివృద్ధిని వేగవంతం చేయడానికి మరియు దాని కార్యాచరణ సంసిద్ధతను పెంచడానికి అధికారం ఇచ్చింది.

BRO లింగ సమానత్వం మరియు సమగ్రతను ప్రోత్సహించడంలో ముందంజలో ఉంది, మహిళలకు కీలక పాత్రలు మరియు అవకాశాలను అందిస్తోంది. కల్నల్ పొనుంగ్ డోమింగ్ వంటి అధికారులు తూర్పు లడఖ్‌లో క్లిష్టమైన ప్రాజెక్టులకు నాయకత్వం వహిస్తున్నారు. అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (సివి) శ్రీమతి నికితా చౌదరి సెలా టన్నెల్ ప్రాజెక్ట్ విజయవంతంగా పూర్తి చేయడంలో కీలక పాత్ర పోషించారు.

# వాళ్లు గాంధీలు కాదు.. జహంగీర్ లు- ధర్మపురి అరవింద్




నిజామాబాద్, మే 7:రాహుల్ గాంధీ, సోనియా గాంధీలు.. గాంధీలు కాదు.. జహంగీర్ లని ఎంపీ ధర్మపురి అరవింద్ అన్నారు. ఫెరోజ్ జహంగీర్ మనవడైన రాహుల్ కు గాంధీ పేరెక్కడి నుండి వచ్చింది.. ఆయన పేరు రాహుల్ జహంగీర్ అని ఉండా లి.. గాంధీల పేర్లు పెట్టుకొని ప్రజలను మభ్యపెడుతున్నారని ధ్వజమెత్తారు. ఇవాళ నిజామాబాద్ జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎంపీ ధర్మపురి అరవింద్ మాట్లాడుతూ.. ఎమర్జెన్సీ సమయంలో ఫెరోజ్ జహంగీర్ భార్య దివంగత పూర్వ ప్రధాని ఇందిరాగాంధీ సెక్యులర్ పదాన్ని రాజ్యాంగంలో ఎందుకు చేర్చాల్సి వచ్చిందో సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. రాజ్యాంగాన్ని మార్చాల్సిన అవసరం ఎందుకు వచ్చిందని ఎంపీ ధర్మపురి అరవింద్ ప్రశ్నించారు.

రాజ్యాంగానికి విరుద్ధంగా విద్యావ్యవస్థలో రిజర్వేషన్లను తొలగించింది కాంగ్రెస్ మాత్రమే అని నొక్కి చెప్పారు. కేవలం పదవి యావాకోసమే కాంగ్రెస్ దేశాన్ని మూడు ముక్కలు చేసిందని తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. రోహింగ్యాలకు కూడా కాంగ్రెసోళ్లు రిజర్వేషన్లు, పౌరసత్వం అడగడం సిగ్గుచేటన్నారు. కాంగ్రెస్ పార్టీ ఓటు బ్యాంకు రాజకీయాలకు పాల్పడి దేశ ప్రజల జీవితాలను నాశనం చేసిందని తీవ్ర నష్టం చేకూర్చిందని గుర్తు చేశారు. కేవలం మత ప్రాతిపదికన యూనివర్సిటీలకు మైనార్టీ హోదా ఇచ్చి అందులో ఎస్సీ, ఎస్టీ, ఓ బీసీలకు ఉద్యోగ విద్యా అవకాశాల్లో రిజర్వేషన్లు తొలగించారని దుయ్యబట్టారు. రానున్న భవిష్యత్తులో కూడా విద్యా వ్యవస్థలో రిజర్వేషన్లను తీసేసి రాజ్యాంగానికి విరుద్ధంగా కాంగ్రెస్ ప్రయత్నం చేస్తుందన్నారు. భారతీయ జనతా పార్టీ 370 ఆర్టికల్, ట్రిపుల్ తలాక్ రద్దు చేశాము.. కానీ ఏనాడు బీజేపీ రిజర్వేషన్లను తొలగించలేదన్నారు.

భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీ అధికారంలోఉంటే హైదరాబాద్ యూనివర్సిటీతో పాటు ఉస్మానియా యూనివర్సిటీ తెలంగాణ యూనివర్సిటీలను కూడా ముస్లిం యూనివర్సిటీలుగా మారుస్తారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ విద్యా వ్యవస్థలో రిజర్వేషన్లను తీసేసి మన పిల్లలకు విద్య లేకుండా చేసిందన్నారు. ఎస్సీ ఎస్టీ రిజర్వేషన్లు తొలగించి వారికివ్వడానికే కాంగ్రెస్ పార్టీ కుట్ర పన్నుతుందని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో తెలంగాణలో గల్ఫ్ బోర్డ్ ఏర్పాటు చేస్తామని ఎందుకు చేర్చలేదని కాంగ్రెస్ నాయకులను నిలదీశారు. రాజ్యాంగాన్ని మారుస్తామని బీజేపీపై బురద జల్లుతున్నారన్నారు. యూనివర్సిటీల్లో ఎస్సీ ఎస్టీ రిజర్వేషన్లు తొలగించిందే కాంగ్రెస్ అని, కాంగ్రెస్ పట్ల ఓబీసీ, ఎస్సీ, ఎస్టీలు తస్మాత్ జాగ్రత్తగా ఉండాలని, ఇప్పటికైనా ఈ వర్గాలు, హిందువులు కళ్ళు తెరవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అర్బన్ ఎమ్మెల్యే దన్ పాల్ సూర్యనారాయణ, జిల్లా అధ్యక్షులు దినేష్ కూలాచారి, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# అల్లూరి స్ఫూర్తితో అణచివేతను ఎదిరించండి-చంద్రబాబు

**-క్రూరత్వాన్ని ఎదిరించిన సీతారామరాజే ఆదర్శం**
**-ఈ ఎన్నికలలో ప్రజలను గెలిపిద్దాం**
**-ట్విట్టర్ ద్వారా చంద్రబాబు పిలుపు**

అమరావతి, మే 7: సామాన్యులపై జరిగే అణచివేతను మహనీయుల స్ఫూర్తిగా ఎదిరించాలని తెలుగుదేశం అధినేత చంద్రబాబు పిలుపునిచ్చారు. మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు వర్ధంతి సందర్భంగా చంద్రబాబు ట్వీట్ చేశారు. అల్లూరికి నివాళులర్పిస్తూ ఆ మహానుభావుడి స్ఫూర్తిని అంతా అలవర్చుకోవాల్సిన అవసరం ఉందని చెప్పారు.

గిరిజనుల పట్ల బ్రిటీష్ పాలకులు చూపించిన క్రూరత్వాన్ని అల్లూరి ఎదిరించారని, గిరిజనుల కోసం ప్రాణత్యాగం చేశారని గుర్తుచేశారు. ఆయనను స్ఫూర్తిగా తీసుకుని మన పోరాటాన్ని ఉధృతం చేయాలన్నారు. ఇన్నాళ్లూ చేసిన పోరాటం ఇప్పుడు ఎన్నికల రూపం దాల్చిందని చంద్రబాబు పేర్కొన్నారు. ఈ ఎన్నికల పోరాటంలో ప్రజలను గెలిపిద్దామని అన్నారు. సామాన్యులపై జరిగే ప్రతీ అణచివేతను ఎదిరించాల్సిన అవసరం ఉందని చంద్రబాబు పేర్కొన్నారు.

# పవన్ ను గెలిపించండి-చిరంజీవి

**-ప్రజలకు మంచి చేయాలని కోరుకుంటున్నాడు**
**-స్వంత డబ్బుతో పార్టీని నడుపుతున్నాడు**
**-కౌలు రైతులను ఆదుకున్న నేత**
**-తన కంటే ప్రజలే మిన్నగా బావిస్తున్న ప్రజా సేవకుడు**
**-పీఠాపురంలో పవన్ కల్యాణ్ భారీమెజార్టీతో గెలిపించాలి**
**-మెగాస్టార్ చిరంజీవి ఓటర్లకు వీడియో సందేశం**

అమరావతి, మే 7:ఏపీలో ఎన్నికలకు వారం రోజుల వ్యవధి కూడా లేదు. అన్ని పార్టీలు విజయం కోసం సర్వశక్తులు ఒడ్డుతున్నాయి. అధికార వైసీపీని గద్దె దించేందుకు టీడీపీ, జనసేన, బీజేపీలు కూటమిగా పోటీ చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో తన తమ్ముడు, జనసేనాని పవన్ కల్యాణ్ కు మద్దతుగా మెగాస్టార్ చిరంజీవి ఎక్స్ వేదికగా వీడియో సందేశాన్ని ఇచ్చారు. జనసేనానిని గెలిపించాలని వీడియోలో ఆయన కోరారు. తమ ఇంట్లో ఆఖరివాడైనా ప్రజలకు మంచి చేయడంలో పవన్ ముందు ఉంటారని అన్నారు. ఎవరు అధికారంలోకి వచ్చినా ప్రజలకు మంచి చేయాలని కోరుకుంటాడన్నారు. తన తమ్ముడు పడుతున్న అవస్థలు చూస్తుంటే బాధేస్తుందన్నారు.

"కొణిదెల పవన్ కల్యాణ్ అమ్మ కడుపున ఆఖరి వాడిగా పుట్టినా అందరికీ మంచి చేయాలి, మేలు జరగాలి అనే విషయంలో ముందు వాడిగా ఉంటాడు. తన గురించి కంటే జనం గురించి ఎక్కువగా ఆలోచించే మనస్తత్వం మా తమ్ముడు కల్యాణ్ బాబుది. ఎవరైనా అధికారంలోకి వచ్చాక ప్రజలకు ఏదైనా చేయాలనుకుంటారు. కానీ కల్యాణ్? తన సొంత సంపాదనను కౌలు రైతుల కన్నీళ్లు తుడిచేందుకు ఖర్చు పెట్టడం, సరిహద్దు వద్ద ప్రాణాలను ఒడ్డి పోరాడే జవాన్ల కోసం పెద్ద మొత్తం అందివ్వడం? ఇలా ఎన్నెన్నో. ఆయన చేసిన పనులు చూస్తుంటే ఇలాంటి నాయకుడు కదా జనాలకు కావాల్సింది అనిపిస్తుంటుంది. సినిమాల్లోకి తను బలవంతంగా వచ్చాడు. రాజకీయాల్లోకి మాత్రం ఇష్టంతో వచ్చాడు. ఏ తల్లికైనా తన కొడుకు కష్టపడుతుంటే గుండె తరుక్కుపోతుంది. అలాగే ఏ అన్నకైనా తన తమ్ముడు అనవసరంగా మాటలు పడుతుంటే బాధేస్తుంది. అలా బాధ పడుతున్న అమ్మకు ఈ అన్నయ్య ఒక మాట చెప్పాడు. నీ కొడుకు ఎంతో మంది తల్లుల కోసం, బిడ్డల భవిష్యత్తు కోసం చేసే యుద్ధమమ్మా ఇది. మన బాధ కంటే అది ఎంతో గొప్పది అని చెప్పాను. అన్యాయాన్ని ఎదిరించకుండా మౌనంగా ఉండే మంచి వాళ్ల వల్లే ప్రజాస్వామ్యానికి ఎక్కువ నష్టమని నమ్మి జనం కోసం జనసైనికుడు అయ్యాడు. తను బలంగా నమ్మిన సిద్ధాంతం కోసం తన జీవితాన్ని రాజకీయాలకు అంకితం చేసిన వ్యక్తి పవన్ కల్యాణ్.ప్రజల కోసం, రాష్ట్రం కోసం ఆ శక్తిని వినియోగించాలంటే చట్ట సభల్లో ఆయన గొంతును మనం వినాలి. జనమే జయం అని నమ్మే జనసేనాని ఏం చేయగలడో మీరు చూడాలంటే పిఠాపురం ప్రజలు పవన్ ను గెలిపించాలి. సేవకుడిగా, సైనికుడిగా అండగా నిలబడతాడు, మీకోసం ఏమైనా సరే కలబడతాడు, మీ కల నిజం చేస్తాడు. పిఠాపురం ప్రజలకు మా చిరంజీవి విన్నపం. గాజు గ్లాసు గుర్తుకు మీ ఓటు వేసి పవన్ కల్యాణ్ ను గెలిపించండి. జైహింద్" అని చిరంజీవి తన సందేశాన్ని ఇచ్చారు.

# మేడిగడ్డ బ్యారేజీని పరిశీలించిన సుప్రీంకోర్టు రిటైర్డ్ జడ్జి పినాకి చంద్ర ఘోష్



వరంగల్, మే 7: జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని మేడిగడ్డ బ్యారేజీని మంగళవారం సుప్రీంకోర్టు రిటైర్డ్ జడ్జి పినాకి చంద్ర ఘోష్ పరిశీలించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా మేడిగడ్డ వద్ద నిర్మించిన బ్యారేజ్ పిల్లర్లు కుంగి ప్రమాదానికి గురి కాగా, ఈ ప్రాజెక్టులో భారీ అవినీతి జరిగిందని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి రాగానే విజిలెన్స్ అండ్ ఎన్ ఫోర్స్‌మెంట్ అధికారులతో విచారణ చేపట్టారు.

విచారణ అనంతరం ముఖ్యమంత్రి ప్రాజెక్టు పరిశీలించి విచారణ వివరాలను మీడియాకు వెల్లడించారు.

అనంతరం రాష్ట్ర ప్రభుత్వం జ్యుడీషియల్ విచారణకు ఆదేశించడంతో సుప్రీంకోర్టు రిటైర్డ్ జడ్జి పినాకి చంద్ర ఘోష్, ఇరిగేషన్ కార్యదర్శి ప్రశాంత్ జీవన్ పాటిల్, జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా కలిసి పరిశీలించారు.

# సైకిల్ పని ఖతమైంది- జనం చేతిలో ముక్కలైంది: జగన్

అదిప్పుడు తుప్పు పట్టింది
-హ్యాండిల్ లేదు.. చ్రకాలు లేవు.. ఫెడల్ లేదు
-రిపేరు కోసం తంటాలుపడుతున్న బాబు
-ఎర్ర చొక్కాలు పో పొమ్మన్నాయి
-క్యారేజీపై మాత్రం దత్తపుత్రుడి సవారీ
-ఢిల్లీ మెకానిక్‌లు పెదవి విరిచేశారు
-ఇక ట్రింగ్ ట్రింగ్ బెల్లు ఒక్కటే దిక్కు
-అదే వాళ్ల మాయల మేనిఫెస్టో
-కూటమిపై సీఎం జగన్ సెటైర్ల దాడి

అమరావతి, మే 7:14 ఏళ్లు సీఎంగా పని చేశానన్నాడు. మూడు సార్లు సీఎం అన్నాడు ఈ చంద్రబాబు. ఆయన పేరు ఎత్తితే.. పేదలకు ఒక్కటంటే ఒక్క మంచి పని గుర్తుకు వస్తుందా.. బాబు పేరు చెబితే ఒక్క స్కీమ్ గుర్తుకు వస్తుందా? ఎన్నికల ముందు రకరకాల వాగ్దానాలు చేశాడు. అధికారంలోకి వచ్చాక వాటిని నెరవేర్చలేదు. ప్రజలు ఎన్నో కష్టాలు పడ్డారు. అని ఏపీ సీఎం జగన్ అన్నారు. తూర్పు గోదావరి జిల్లా రాజానగరం నియోజవక వర్గంలో మంగళవారం ఎన్నికల ప్రచారంలో ప్రసంగించారు. ఈ సందర్భంగా టీడీపీ అధినేత చంద్రబాబుపై సెటైర్లతో మాటల తూటాలు పేల్చారు. ఈ ప్రచారంలో జగన్ స్వరం మారింది. టీడీపీ, జనసేన, బీజేపీపై సెటైరిక్ మిసైల్స్ సంధించారు. ఇప్పటి వరకూ టీడీపీ, జనసేనను తూర్పారబట్టిన జగన్ ఇక.. బీజేపీపై విరుచుకుపడ్డారు. చంద్రబాబు అధికారంలోకి వచ్చేదాకా అబద్ధాలు మోసాలు , మాయలు, చేస్తుంటారని, ఆయన మోసాలు ఎలా ఉంటాయో.. ఒక్కసారి మీ అందరికీ చూపిస్తానని, కూటమి మేనిఫెస్టోను దెప్పిపొడిచారు.

## అది తుక్కు సైకిల్.. మనకు అసలే వద్దు

"2019 ఎన్నికల్లో రైతన్నలు, ఆడపడుచులు, అన్ని సామాజిక వర్గాలు.. పల్లె పట్టణ ప్రజలంతా చంద్రబాబు సైకిల్‌ను ఏ ముక్కకు ఆ ముక్క విరిచి పక్కన పడేశారు. ఆ తుప్పు పట్టిన సైకిల్ రిపేర్‌కు చంద్రబాబు చాలా కష్టపడుతున్నారు. ఆ రిపేర్ క్రమంలో ముందు ఎర్ర చొక్కాల దగ్గరకు వెళ్తే.. ఫలితం రాలేదు. ఆ తర్వాత దత్త పుత్రుడ్ని పిలుచుకున్నాడు. తుప్పు పట్టింది.. నేను క్యారేజీ మీద మాత్రమే ఎక్కుతాను. గ్లాస్ పట్టుకుని టీ తాగుతా అని దత్త పుత్రుడు అన్నాడు. ఆ తర్వాత బాబు తన వదినమ్మను ఢిల్లీ పంపించారు. ఆమె ఢిల్లీ వెళ్లారు. అక్కడి నుంచి సైకిల్ రిపేర్ కోసం మెకానిక్‌ను పిలిపించారు. వాళ్లొచ్చి.. తుప్పు పట్టిన ఆ సైకిల్‌ని చూశారు. ఆ సైకిల్‌కు హ్యాండిల్ లేదు. సీటు లేదు. చక్రాల్లేవ్. పెడల్ లేదు. ట్యూబ్లుల్లేవ్. మధ్యలో ఫ్రేమ్ కూడా లేదు. మరి ఇంతలా తుప్పు పడితే ఎలా బాగు చేస్తామయ్యా అని అడిగారు. పిచ్చి చూపులు చూసి బెల్ కొట్టడం మొదలుపెట్టాడు. ఆ ట్రింగ్ ట్రింగ్ బెల్ పేరే అబద్ధాల మేనిఫెస్టో" అని చంద్రబాబుపై జగన్ వ్యంగ్యాస్త్రాలు సంధించారు.

## అన్నీ మోసాలే.. మాయ మాటలే

"మేనిఫెస్టో పేరుతో ఇదే పెద్ద మనిషి.. ఇదే ముగ్గురితో కలిసి కూటమిగా ఏర్పడి ఈ పాంప్లెట్ ఇచ్చారు స్వయంగా చంద్రబాబు సంతకం పెట్టి.. ఇంటింటికి పంపించారు. ఇందులో ఒక్కటంటే ఒక్కటైనా జరిగిందా'' అని జగన్.. ప్రశ్నించారు...1,97,612 కోట్ల వ్యవసాయ రుణాల మాఫీ జరిగిందా.. రైతు రుణమాఫీపై తొలి సంతకం చేస్తానన్నాడు. మరి...87,612 కోట్ల వ్యవసాయ రుణాల మాఫీ జరిగిందా.. పొదుపు సంఘాల రుణాలన్నీ రద్దు చేస్తానన్నాడు. అక్కా చెల్లెమ్మల పొదుపు సంఘాల రుణాలన్నీ రద్దు చేస్తానన్నాడు. చెల్లెమ్మా ఏకంగా 14,205 కోట్లు పొదుపు సంఘాలో రుణాలన్నీ మాఫీ చేస్తానన్నాడు. ఇందులో ఒక్క రూపాయైనా మాఫీ చేశాడా.. ఆడ బిడ్డ పుడితే మహాలక్ష్మి పథకం కింద.. 25 వేలు బ్యాంకుల్లో డిపాజిట్ చేస్తామన్నాడు. కనీసం ఒక్క రూపాయి అయినా డిపాజిట్ వేశాడా.. అని జగన్ ప్రశ్నించారు.

## బాబు వస్తే జాబు అన్నాడు.. జాబు వచ్చిందా..

ఇంటింటికీ ఉద్యోగం ఉద్యోగం ఇవ్వకపోతే 2వేల నిరుద్యోగ భృతి ప్రతి నెలా అన్నాడు. ఐదేళు అంటే 60 నెలలు, నెలకు రెండు వేలు చొప్పున ప్రతి ఇంటికీ 1,20,000 ఇచ్చాడా. అర్హులందరికీ 3 సెంట్ల స్థలం, కట్టుకునేందుకు పక్కా ఇల్లు అన్నాడు. ఏ ఒక్కరికైనా కూడా ఒక్క సెంటు స్థలమైనా ఇచ్చాడా10,000 కోట్లతో బీసీ సబ్ ప్లాన్, చేనేత పవర్ లూమ్స్ రుణాల మాఫీ అన్నాడు జరిగిందా విమెన్ ప్రొటెక్షన్ ఫోర్సు ఏర్పాటు చేస్తామన్నాడు. చేశాడాసింగపూరును మించి అభివృద్ధి చేస్తామన్నాడు చేశాడా ప్రతి నగరంలోనూ హైటెక్ సిటీ నిర్మిస్తామన్నాడు జరిగిందా రాజానగరంలో కనిపిస్తోందా మరి నేను ఒక్కటే అడుగుతున్నాను. ఇదే ముగ్గురు 2014లో వంచించారు.. అయిదేళు చంద్రబాబు ముఖ్యమంత్రిగా పని చేశారు. అయినా ఇందులో ఒక్కటైనా జరిగిందా అని తీవ్ర స్వరంతో జగన్ ప్రశ్నించారు.

## మళ్లీ మోసానికి ఆ ముగ్గురే..

మళ్లీ ఇదే ముగ్గురు మళ్లీ కూటమిగా ఏర్పడ్డారు. మేనిఫెస్టో డ్రామాలాడుతున్నారు. సూపర్ సిక్స్ అంటున్నారు. నమ్ముతార.. సూపర్ సెవెన్ అంట నమ్ముతారా ఇంటింటికీ కేజీ బంగారం ఇస్తారంట, నమ్ముతారా.. అక్కా నమ్ముతాం.. ఏమ్మా నమ్ముతారా.. ఇంటింటికీ బెంజికారు కొనిస్తారట నమ్ముతారా? ఎన్నికలకు రెండు నెలల ముందు అవ్వాతాతలకు ఇంటికి పెన్షన్ రాకుండా అడ్డుకున్నారు. ఆ బటన్లు నొక్కిన సొమ్ముకూడా రాకుండా కలిసి ఢిల్లీ వాళ్లతో కుట్రలు చేస్తున్నారు. స్వయానా ఒక సీఎం కోర్టుకి వెళ్లి జరిగిన అన్యాయాన్ని ప్రశ్నించే స్థాయికి రాజకీయం దిగజారిందని జగన్ ఆవేదన వ్యక్తం చేశారు.

## మీ భూ సమస్యలను పరిష్కరిస్తా..

ఈ ప్రాంతంలో భూముల సమస్య గురించి తెలుసు. అధికారంలోకి వచ్చాక ఈ సమస్యను పరిష్కరించి.. మీ ముందుకు మళ్లీ వస్తా.. మీ అందరిని కోరేది ఒక్కటే. జరగబోయే కురుక్షేత్రంలో 175కు 175 అసెంబ్లీ స్థానాలు, 25కు 25 ఎంపీ స్థానాలు తగ్గేందుకు వీలేలేదు, మంచి చేసిన ఈ ఫ్యాను ఇంట్లోనే ఉండాలి. చెడు చేసిన సైకిల్ ఇంటి బయటే ఉండాలి. తాగేసిన టీ గ్లాస్ సింకులోనే ఉండాలి. రాజానగరం నుంచి ఎమ్మెల్యే అభ్యర్థిగా జక్కంపూడి రాజాకి ఓటేయండి.. ఛీటింగ్ కేసుల్లోని వ్యక్తికి ఓటేయకండి. అలాగే.. ఎంపీ అభ్యర్థిగా డాక్టర్ గూడూరి శ్రీనివాసులను గెలిపించాలని జగన్ అభ్యర్థించారు.

# ఆన్‌లైన్ ముఠాల ట్రేడింగ్ దోపిడీ

హైదరాబాద్, మే 7:దేశ వ్యాప్తంగా నకిలీ ఖాతాలు తెరిచి సైబర్‌మోసాలకు పాల్పడుతున్న పలువురు నిందితులను సీసీఎస్ సైబర్‌క్రైమ్ పోలీసులు అరెస్టు చేశారు. ఈ వివరాలను సోమవారం నగర పోలీస్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి వెల్లడించారు. సైబర్ నేరస్తుల మాటల మాయలో పడి మంచి హోదాలో ఉన్న విద్యావంతులు కూడా లక్షల్లో డబ్బులు చేజార్చుకుంటున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన వేర్వేరు కేసుల వివరాలను మీడియాకు వెల్లడించారు.

దుబాయ్‌లో ఉంటూ విలాసవంతమైన జీవితం గడుపుతున్న బెర్లిన్ ఆరితేరిన సైబర్ నేరగాడు. అక్కడి నుంచే ట్రేడింగ్ పేరుతో ఆన్‌లైన్ మోసాలు చేస్తుంటాడు. రాజస్థాన్‌లోని జోథ్‌పూర్‌కు చెందిన రాంచంద్ర నకిలీ కేవైసీలు, నకిలీ సంస్థల పేర్లను సృష్టించి దొంగ బ్యాంకు ఖాతాలు సృష్టించి ఆ వివరాలన్నింటినీ బూర రామ్ అనే వ్యక్తి ద్వారా దుబాయ్‌లోని బెర్లిన్‌కు చేరవేస్తుంటాడు. ట్రేడింగ్ చేస్తే అధిక లాభాలొస్తాయని నమ్మించి పలువురిని టెలిగ్రామ్ యాప్ ద్వారా పెట్టుబడి పెట్టిస్తారు. ఇదంతా నిజమేనని నమ్మిన నగరవాసి ఒకరు దఫదఫాలుగా కోటి రూపాయలకు పైగా ట్రేడింగ్‌లో ఇన్వెస్ట్ చేశాడు. మోసపోయానని తెలుసుకున్న బాధితుడి ఫిర్యాదుతో ఏసీపీ శివమారుతి, ఇన్‌స్పెక్టర్ నరేశ్ బృందం దర్యాప్తు చేపట్టింది. నిందితులను పట్టుకునేందుకు లుక్ అవుట్ నోటీస్ జారీ చేశారు. ఈ నేపథ్యంలోనే నేపాల్ నుంచి బూరరామ్ వస్తుండగా సరిహద్దుల్లో అదుపులోకి తీసుకున్నారు. నిందితులకు దేశ వ్యాప్తంగా 507 కేసులతో సంబంధం ఉండగా.. తెలంగాణకు సంబంధించినవి 67 కేసులు ఉన్నాయి. నిందితుల వద్ద నుంచి రూ. 1.44 కోట్లు ఫ్రీజ్ చేశారు. అందులో రూ. 55 లక్షలు బాధితుడికి కోర్టు ద్వారా రిఫండ్ చేశారు. కాగా విదేశాల్లో ఉన్న బెర్లిన్‌ను పట్టుకునేందుకు ప్రయత్నిస్తున్నామని సీపీ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు మరో సైబర్‌ముఠా తాము పాంథియెన్ వెంచర్ కంపెనీకి సంబంధించిన వాళ్లమని చెప్పి ఓ ట్రేడింగ్ యాప్ తయారు చేశారు. ప్రారంభంలో స్వల్ప లాభాలు చూపించి ఆకర్షించి ఆ తర్వాత దఫదఫాలుగా పెట్టుబడి పెట్టించారు.

సైబర్‌నేరస్తుల వలలో చిక్కుకొని నగరానికి చెందిన ఓ విద్యావంతుడు కోటికి పైగా సమర్పించుకొని పోలీసులకు ఫిర్యాదు చేశాడు. సీసీసీ సైబర్ క్రైమ్ ఇన్‌స్పెక్టర్ ప్రసాద్‌రావు బృందం దర్యాప్తు చేపట్టింది. అయితే సైబర్‌నేరస్తుల ట్రేడింగ్ లావాదేవీలకు అనుగుణంగా ఇండియా నుంచే కొంతమంది నకిలీ పేర్లతో బ్యాంకు ఖాతాలు సృష్టిస్తున్నారు. రాజస్థాన్‌కు చెందిన ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంక్ మాజీ ఉద్యోగి అశితోస్ రాజ్ తన పాత పరిచయాలతో పలువురి సహకారంతో నకిలీ కంపెనీల పేర్లతో బ్యాంకు ఖాతాలు తెరిచి ఇతర దేశాల్లో ఉన్న సైబర్‌నేరగాళ్లకు చేరవేస్తున్నారు. ఈ ముఠాలో పలువురిని అరెస్టు చేశారు. 170కి పైగా కేసులతో వీరికి సంబంధం ఉందని తేల్చారు. ఇలాగే? యుక్రైన్8. టాప్ పేరుతో వెబ్‌సైట్ తెరిచి ట్రేడింగ్ పేరుతో వందలాది మందిని మోసం చేసిన మరో ముఠాను కూడా హైదరాబాద్ పోలీసులు పట్టుకున్నారు. 92 కేసుల్లో వీరు నిందితులుగా ఉన్నారు. దాదాపు 16 కోట్లకు పైగా లావాదేవీలు జరిగాయి. ఈ ముఠా నుంచి 1.68 కోట్లు ఫ్రీజ్ చేసినట్లు సీపీ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ సమావేశంలో డీసీపీలు శ్వేత, కవిత, రష్మిపెరుమాళ్, ఏసీపీ శివమారుతి, సైబర్‌క్రైమ్ ఇన్‌స్పెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.'

# న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా: కొప్పుల ఈశ్వర్



హైదరాబాద్, మే 7: న్యాయవాదులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని పెద్దపల్లి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్అన్నారు. మంగళవారం గోదావరిఖని బార్ అసోసియేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ పరాయి వ్యక్తుల చేతిలోకి పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో అభివృద్ధికి మూల కారణం కేసీఆర్ అని అన్నారు.

రాష్ట్రం ఏర్పడకపోతే తెలంగాణలో సంక్షేమం, అభివృద్ధి జరిగేది కాదని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమ సమయంలో న్యాయవాదుల పాత్ర చిరస్మరణీయమని పేర్కొన్నారు. అమలుకు సాధ్యంకాని హామీలతో కాంగ్రెస్ గద్దెనెక్కిందని ఆరోపించారు. తెలంగాణ అస్తిత్వం ఉండాలంటే బీఆర్ఎస్ పార్టీ బలమైన శక్తిగా ఉండాలని తెలిపారు. ఈ ప్రాంతం అభివృద్ధికి, ప్రజా సంక్షేమానికి ఎల్లప్పుడు కృషి చేస్తానని.. ప్రజలకు అందుబాటులో ఉంటానని ఆయన హామీనిచ్చారు.

ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కోరుకంటి చందర్, నాయకులు నడిపెల్లి మురళీధర్ రావు, బార్ అసోసియేషన్ బాధ్యులు తవుటం సతీష్, రాంటెంకి శ్రీనివాస్, పులిపాక ప్రవీణ్, గోశిక ప్రకాష్, సీనియర్ న్యాయవాదులు నడిపెల్లి కిషన్ రావు, సంజయ్ కుమార్, శైలజ, మురళీధర్ రావు, తదితరులు పాల్గొన్నారు.

# పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి బీఆర్ఎస్ అభ్యర్థి రాకేశ్ రెడ్డి నామినేషన్ దాఖలు



నల్గొండ, మే 7: నల్లగొండ - ఖమ్మం - వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికకు బీఆర్ఎస్ పార్టీ తరపున ఏనుగుల రాకేశ్ రెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. నల్లగొండ జిల్లా కలెక్టరేట్‌లో రిటర్నింగ్ ఆఫీసర్‌కు రాకేశ్ రెడ్డి నామినేషన్ పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట, జనగామ ఎమ్మెల్యేలు జగదీశ్ రెడ్డి, పల్లా రాజేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్‌తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

రాకేశ్ రెడ్డి సొంతూరు.. హన్మకొండ జిల్లాలోని హసన్‌పర్తి మండలం వంగపహాడ్. సామాన్య రైతు కుటుంబం నుంచి వచ్చిన రాకేశ్ రెడ్డి.. బిట్స్ పిలానీలో మాస్టర్ మేనేజ్‌మెంట్ స్టడీస్, మాస్టర్స్ ఇన్ ఫైనాన్స్ పూర్తి చేశారు. సిటీ బ్యాంక్ మేనేజర్‌గా, జేపీ మోర్గాన్, ఫేస్‌బుక్ లాంటి పలు అంతర్జాతీయ కార్పోరేట్ కంపెనీల్లో బెంగళూరు, అమెరికాలలో ఏడేళ్ల పాటు ఉన్నతస్థాయిలో ఉద్యోగాలు చేసిన ఆయన రాజకీయాలపై ఆసక్తితో రాజకీయాల్లోకి ప్రవేశించారు. 2013లో బీజేపీలో చేరి ప్రత్యక్ష రాజకీయాల్లోకి అడుగుపెట్టారు. అంచెలంచెలుగా ఎదుగుతూ బీజేపీలో బీజేవైఎం రాష్ట్ర కార్యదర్శిగా, రెండు పర్యాయాలు రాష్ట్ర అధికార ప్రతినిధిగా పనిచేశారు. బీజేపీలో వరంగల్ పశ్చిమ టికెట్ ఆశించిన రాకేష్ రెడ్డి వరంగల్ కేంద్రంగా అనేక ఆధ్యాత్మిక, సామాజిక, సేవా కార్యక్రమాలు చేసి ప్రజల్లోకి చొచ్చుకెళ్ళారు. కానీ బీజేపీ ఎమ్మెల్యే టికెట్ కేటాయించకపోవడంతో 2023, నవంబర్‌లో బీఆర్ఎస్ పార్టీలో చేరారు.

ఉన్నత విద్యావంతుడు, మంచి వాగ్ధాటి, క్లీన్ ఇమేజ్‌తో పాటు, క్లిష్ట పరిస్థితుల్లో సైతం ఫలితాలు రాబట్టగల సమర్థత, కష్టపడి పనిచేసే సొంత టీమ్ ఉంటడం వారికి కలిసొచ్చే అంశాలు. యువతలో, విద్యావంతులలో మంచి పట్టున్న రాకేష్ రెడ్డికి రాష్ట్ర వ్యాప్తంగా అభిమానులు, ఫాలోయింగ్ ఉండటంతో పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా కేసీఆర్ ప్రకటించారు.

# పోలింగ్‌ను నిశితంగా పరిశీలించాలి

-ఎన్నికల్లో మైక్రో అబ్జర్వర్ల పాత్ర కీలకం
-శిక్షణ తరగతుల్లో ఎన్నికల అధికారి రోనాల్డ్ రాస్

హైదరాబాద్, మే 7: ఎన్నికల్లో కీలకమైన ఓటింగ్ ప్రక్రియకు సంబంధించిన ప్రతి అంశాన్ని నిశితంగా పరిశీలించాలని జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్ రాస్ మైక్రో అబ్జర్వర్లకు సూచించారు. సోమవారం బంజారాహిల్స్‌లోని కొమరం భీం ఆదివాసి భవన్‌లో మైక్రో అబ్జర్వర్లకు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఎన్నికల సంఘం నిబంధనలను తూ.చ. తప్పకుండా అమలయ్యేలా, ప్రశాంత వాతావరణంలో సజావుగా ఎన్నికల ప్రక్రియ జరిగేలా సమర్థవంతంగా విధులు నిర్వర్తించాలని ఎన్నికల అధికారి హితవు పలికారు. మైక్రో అబ్జర్వర్లు పోలింగ్‌కు సంబంధించిన ప్రతి అంశంపై స్పష్టమైన అవగాహన ఏర్పర్చుకోవాలని, అప్పుడే పోలింగ్ తీరుతెన్నులను నిశితంగా పరిశీలించగలుగుతారని పేర్కొన్నారు. ముఖ్యంగా పోలింగ్‌కు ముందు రోజు ఉదయం నిర్ణీత సమయంలోగా డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌కు చేరుకొని, పోలింగ్ సిబ్బందికి అందించే సామగ్రి సక్రమంగా అందిందా? లేదా.. అన్నది పరిశీలించాలని, అనంతరం పోలింగ్ సిబ్బందితో కలిసి పోలింగ్ స్టేషన్లకు చేరుకోవాలని సూచించారు.

మైక్రో అబ్జర్వర్ల పాత్ర ప్రతి దశలో నిర్ణయాత్మకంగా ఉంటుందని, నిబంధనలకు అనుగుణంగా మాక్ పోలింగ్ జరగాలని, పోలింగ్ రోజు ఏజెంట్ల సమక్షంలో ఉదయం 5.30 గంటలకే మాక్ పోల్ ప్రక్రియ జరిగేలా చూడాలని రోనాల్డ్ రాస్ సూచించారు. ఒకవేళ ఏజెంట్లు ఎవరూ హాజరు కాని పక్షంలో 15 నిమిషాలు వేచి చూసిన తర్వాత మైక్రో అబ్జర్వర్ల సమక్షంలో మాక్ పోల్ నిర్వహించాల్సి ఉంటుందన్నారు. ఉదయం పోలింగ్ ప్రారంభం నుంచి సాయంత్రం పోలింగ్ పూర్తయి.. సీల్ అయ్యేంత వరకు జరిగిన వివరాల నివేదికను జనరల్ అబ్జర్వర్‌కు అందించాలని సూచించారు.



ఓటింగ్ గోప్యతను కాపాడే విధంగా మైక్రో అబ్జర్వర్లు బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు.

## ఎన్నికల్లో అబ్జర్వర్ల పాత్ర కీలకం: శ్రీవిద్య

హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం జనరల్ అబ్జర్వర్ పీఐ శ్రీవిద్య మాట్లాడుతూ.. ఎన్నికల్లో అబ్జర్వర్ల పాత్ర కీలకమైనదని అన్నారు. మైక్రో అబ్జర్వర్లకు పలు సూచనలు చేశారు. మైక్రో అబ్జర్వర్లు పోలింగ్ ప్రారంభం నుంచి ముగింపు వరకు ఎలాంటి సంఘటనలు జరిగినా, తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ఓటింగ్ గోప్యతను కాపాడే విధంగా మైక్రో అబ్జర్వర్లు పనిచేయాలని సూచించారు. ఎలాంటి పొరపాట్లు జరగకుండా చూసుకోవాలని శ్రీవిద్య అన్నారు. ఆనంతరం ఈవీఎం, వీవీ ప్యాట్‌ల నిర్వహణపై మైక్రో అబ్జర్వర్లకు హ్యాండ్ ఆన్ శిక్షణ ఇచ్చారు. శిక్షణ తరగతుల్లో మైక్రో అబ్జర్వర్లు, జిల్లా ఎన్నికల ట్రైనింగ్ నోడల్ అధికారి అడిషనల్ కమిషనర్ సునంద , ఎన్నికల విభాగం అధికారులు పాల్గొన్నారు.

# బీసీ, ఎస్సీ, ఎస్టీలను నమ్మించి మోసం చేసిన బీఆర్ఎస్ ను ఓడించండి

- కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రఘురానీ రెడ్డిని గెలిపించాలి
- జిల్లా కాంగ్రెస్ నాయకులు,డీసీసీబీ డైరెక్టర్ మేకలమల్లిబాబు యాదవ్

ఖమ్మం, మే 7(నేటినిజం ప్రతినిధి): తెలంగాణ వచ్చాక కులవృత్తులను ప్రోత్సహిస్తానని మాయ మాటలు చెప్పి నమ్మించి మోసం చేసి గద్దె నెక్కిన. బీఆర్ఎస్ పార్టీ, ఏ కులవృత్తులను ప్రోత్సహించకపోగా కులాల మధ్య చిచ్చుపెట్టి నమ్మించి మోసం చేసిన బీఆర్ఎస్ ఓడించి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రఘురానీరెడ్డిని అధిక మెజారిటీ తో గెలిపించాలని డీసీసీబీ డైరెక్టర్, అఖిల భారత యాదవ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు మేకల మల్లిబాబు యాదవ్ పిలుపు నిచ్చారు.

ఖమ్మం నగరం 4,5 డివిజన్లలో నివాసం ఉంటున్న కామేపల్లి మండలానికి చెందిన గుగ్గిళ్ల జనార్దన చారితో పాటు పలు కుటుంబాలు బీఆర్ఎస్ పార్టీను వీడి మంగళవారం నాడు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఏలూరి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పాల్గొన్న మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ...తెలంగాణ సాధనలో బిసి,ఎస్సీ,ఎస్టీల పాత్ర ఎంతో ఉందని, ప్రతి బిసి కులాన్ని అభివృద్ధి చేస్తానని, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి కల్పిస్తానని, దళితులకు మూడెకరాల భూమిని, రైతులకు రుణమాఫీ ఇస్తానని, నమ్మబలికి రకరకాల మాయమాటలు చెప్పిన కేసీఆర్ ఏ ఒక్క హామీ నెరవేర్చకపోగా ధనిక తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా



మార్చారని మల్లిబాబు యాదవ్ విమర్శించారు.

బీసీ కులాలు గతంలో ఇందిరమ్మ పాలనలో ఎంతో అభివృద్ధి జరిగాయని, బీఆర్ఎస్ పార్టీ పదేండ్ల పాలనలో కుటుంబ పాలన సాగించి, దోచుకోవడం జరిగిందని, తమ సమస్యలు చెప్పుకుందామని ఎమ్మెల్యే స్థాయి నుండి మంత్రి, స్పీకర్ కెసిఆర్ ని కలవడానికి విఫల యత్నం చేశారని చివరకు తెలంగాణ ప్రజాయుద్ధనౌక గద్దర్ ను కూడా కలవకుండా అవమానించిన కెసిఆర్ మళ్లీ సానుభూతితో ప్రజల్లోకి రావడం సిగ్గుచేటని, మళ్లీ మనమంతా అభివృద్ధి చెందాలంటే, నియంత పాలన పోవాలంటే ప్రజాపక్ష పరిపాలన కొనసాగిస్తున్న కాంగ్రెస్ పార్టీకి మద్దతు పలకాల్సిన అవసరం ఉందని ఎంపీ అభ్యర్థి రామసహాయం రఘురాం రెడ్డిని అధిక మెజారిటీతో గెలిపించవలసిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పల్లె బోయిన భారతి చంద్రం, తిరుమల రావు, పంతంగి వెంకటేశ్వర్లు, ఎల్లంపల్లి హనుమంతరావు, తమ్మినేని వెంకటేశ్వర్లు, నరేందర్ సింగ్, గుంజ వెంకటేశ్వర్లు, గుగ్గిళ్ళ జనార్దన్ చారి, రామాచారి, చల్ల రామకృష్ణ, చల్లా శివ తదితరులున్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను గెలిపించాలి : ఎమ్మెల్యే రాజేశ్వర్‌రెడ్డి

నల్గొండ, మే 7:జనం లేక రేవంత్ రెడ్డి సభలు వెలవెల పోతున్నాయి. కానీ, కేసీఆర్ మీటింగ్‌లకు జనం ఎదురు చుస్తున్నారని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డిఅన్నారు. మంగళవారం నల్లగొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల బీఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి రాకేష్ రెడ్డి నామినేషన్ సందర్భంగా నల్లగొండ పట్టణంలోని లక్ష్మి గార్డెన్స్ లో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు.

కాంగ్రెస్ పార్టీ ఐదు నెలల్లో ఒక్క వాగ్దానం నెరవేర్చలేదని విమర్శించారు. నిరుద్యోగుల జాబ్ క్యాలెండర్ ఇవ్వలేదు. మెగా డీఎస్సీ వేయలేదు. నిరుద్యోగ భృతి లేదు. విద్యార్థులకు భరోసా కార్డు లేదన్నారు. మండలి ఉప ఎన్నికల్లో రాకేష్ రెడ్డి ని ప్రథమ ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించుకోవాలన్నారు. తీన్మార్ మల్లన్నను ఘోరంగా ఓడించాల్సిన అవసరం ఉంది. బీఆర్ఎస్ పార్టీ ఈ సీట్‌లో గెలిచి మండలి ఎన్నికల్లో మరోసారి గులాబీ జెండా ఎగరావేద్దామన్నారు.

## కేసీఆర్ బస్సు యాత్రతో ఆ పార్టీల్లో వణుకు మొదలైంది : ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి

నల్గొండ, మే 7:కేసీఆర్ బస్సు యాత్రతోకాంగ్రెస్, బీజేపీ పార్టీల్లో వణుకు మొదలైంది. కేసీఆర్ పని అయిపోయింది అనుకున్న వాళ్లందరూ ప్రజలు బ్రహ్మరథం పడుతుంటే భయపడి పోతున్నారని ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి అన్నారు. నల్లగొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల బీఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి రాకేష్ రెడ్డి నామినేషన్ సందర్భంగా నల్లగొండ పట్టణంలోని లక్ష్మి గార్డెన్స్ లో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు.

గోదావరిని తీసుకెళ్లి కావేరిలో కలిపే కుట్రలు మోదీ నేతృత్వంలో మొదలయ్యాయి. దీన్ని ఆపాలంటే ఒక్క కేసీఆర్ తోనే సాధ్యమవుతుందని పేర్కొన్నారు. కాంగ్రెస్, బీజేపీలు పక్క రాష్ట్రాల ప్రయోజనాలకే పెద్ద పీట వేస్తారు. తెలంగాణ ప్రయోజనాలు ఆ పార్టీలకు పట్టవని ఆరోపించారు. అందుకే కేసీఆర్‌ను ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల్లో రేవంత్ రెడ్డిని గెలిపించేం దుకు మోదీ సహకరించారు.

ఎంపీ ఎన్నికల్లో మోదీని గెలిపించేందుకు రేవంత్ రెడ్డి కంకణం కట్టుకున్నాడని విమర్శించారు.

# కాంగ్రెస్‌కు భారీ షాక్ : కాషాయ గూటికి రాధిక ఖేరా, శేఖర్ సుమన్




న్యూఢిల్లీ, మే 7: లోక్‌సభ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. కాంగ్రెస్‌కు రాజీనామా చేసిన రాజస్థాన్ నేత రాధిక ఖేరా మంగళవారం కాషాయ పార్టీలో చేరారు. ఏఐసీసీ ప్రతినిధి రాధిక ఖేరా ఆదివారం కాంగ్రెస్ పార్టీని వీడారు. పార్టీ అగ్రనేతల వేధింపులు భరించలేకే తాను ఈ నిర్ణయం తీసుకున్నానని ఆమె వెల్లడించారు.

అయోధ్యలో రామ మందిరాన్ని తాను సందర్శించడం కాంగ్రెస్ అగ్రనేతలకు ఆగ్రహం తెప్పించిందని రాధిక పేర్కొన్నారు. చత్తీస్‌ఘఢ్‌కు చెందిన పార్టీ నేతలు తనను గదిలో బంధించి వేధింపులకు గురిచేశారని ఆమె ఆరోపించారు. పార్టీ పెద్దలకు తాను ఫిర్యాదు చేసినా వారు ఎలాంటి చర్యలూ తీసుకోలేదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ హిందువుల వ్యతిరేక పార్టీ అని కాషాయ పార్టీలో చేరిన అనంతరం రాధిక పేర్కొన్నారు.

రాముడి దర్శనం చేసుకున్నందుకు తనను కాంగ్రెస్ నేతలు తీవ్రంగా హింసించడం అమానుషమని అన్నారు. బీజేపీ ప్రభుత్వం, మోదీ ప్రభుత్వం అండ లేకుంటే తాను ఇక్కడకు చేరుకునేదాన్ని కాదని ఆమె వాపోయారు. ఇవాళ కాంగ్రెస్ పార్టీ మహాత్మ గాంధీ కాంగ్రెస్ కాదని, ఇది హిందూ వ్యతిరేక, రాముడి వ్యతిరేక కాంగ్రెస్ అని రాధిక దుయ్యబట్టారు. ఢిల్లీలోని బీజేపీ కార్యాలయంలో రాధికతో పాటు ప్రముఖ నటుడు శేఖర్ సుమన్ కూడా కాషాయ పార్టీలో చేరారు.

